

# స్వచ్ఛతలో ఒంగోలును మొదటిస్థానంలో నిలుపుదాం

ర్యాలీలో కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే దామచర్ల, పర్యాటక ఛైర్మన్ నూకసాని, మేయర్

కొత్త కూరగాయాల మార్కెట్ వద్ద 'వ్యర్థాల సేకరణ కేంద్రం' ప్రారంభం

3 లో...

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 20 ఏప్రిల్ 2025
పేజీలు 8




## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగలపెట్టరాదు: ఎంపిడివో వెంకటరమణ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడీవో ఎస్.వెంకట రమణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గృహాలలో నిరుపయోగంగా మారుతున్న వివిధ ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందన్నారు. ఆయా వ్యర్థాలలో విష పదార్థాలు ఉంటా యని, వాటిని తగలబెట్టడం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు, పర్యావ రణానికి ప్రమాదమన్నారు. అనం తరం ప్రతిజ్ఞను చేశారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు అనగా పాడైపో యిన చార్జర్లు,స్పీకర్లు, బ్యాటరీలు, ఎల్ఈడి టీవీలు, కంప్యూటర్లు,ల్యాప్ టాప్‌లు అవి పాడైపోయిన తర్వాత వాటి నిర్వహణ సక్ర మంగా చేయాలని,లేని పక్షంలో అవి జనజీవనానికి ప్రమా దకరంగా తయారవుతాయన్నారు. దీని పరిష్కా రంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వారు స్వర్ణాంధ్ర కార్యక్ర మంలో ఏప్రిల్ నెల మూడో శనివా రంను ఈ–వ్యర్థాలను పంచాయతీ, డ్వాక్రా గ్రూపు మెంబర్ల ద్వారా సేకరించి పంచాయితీ ధనవ ర్థాల కేంద్రం వద్ద కలెక్షన్ పాయింట్ ఏర్పాటు చేసి, వాటిని రిఫైనింగ్ చేసే కంపెనీలకు అమ్మడం ద్వారా పంచాయతీలకు ఆదాయము, సమాజంపై దుష్ప్రభావాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, డిప్యూటీ ఎంపీడీవో టి.ఊహారాణి,ఈవో జలజ,ఏపిఎం జి.శ్రీమన్నారాయణ,పంచాయతీ రాజ్ ఏఈ రామచంద్రరావు, ఏపీఓ శివపార్వతి,అర్డబ్ల్యూఎస్ ఏఈ శివ కృష్ణ,ఆర్ ఐ తన్నీరు లీలా ఆనంద ఫణి కుమార్, వీఆర్వోలు కాళీ కృష్ణ పుల్లయ్య,ప్రసాదు,జక్రయ్య,డ్వాక్రా గ్రూపు మెంబర్లు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణలో ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం బెస్తపాలెంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నవితరణ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,చాపా సోమయ్య శేషు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని చీలు రోడ్ సెంటర్లో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్నూరావు రామారావు, భాజపా బీసీ నాయకుడు మోహన్ గౌడ్, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఈ వేస్ట్ నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని విశ్రాంత ఎస్సై సిహెచ్ నాగమల్లేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు రేపల్లె పట్టణంలోని శారద ఐటిఐ కళాశాల విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వేస్ట్ నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ప్రతిజ్ఞ చేసి మానవహారం నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విద్యార్థులు ఉపాధ్యాయులు మహిళలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని అప్పుడే స్వర్ణాంధ్ర కార్యక్రమ యొక్క లక్ష్యం నెరవేరుతుందని రిటైర్డ్ ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బదుగు వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ బి జ్యోత్స్న, అధ్యాపకులు ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## సర్పంచ్ ఆధ్వర్యంలో వ్యర్థాల సేకరణ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర ఎలక్ట్రానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం సందర్భంగా శనివారం గ్రామములోని ప్రజల వద్ద నుండి పంచాయతీ సర్పంచ్ ధారా రవికిరణమయ్య చెన్నయ్య ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వేస్ట్ పదార్థాలను సేకరించడం జరిగింది. గ్రామంలోని ప్రజలకు ఎలక్ట్రానిక్ వేస్ట్ పదార్థాల వలన కలిగే అనర్థాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఈవోపీఆర్డీ ఊహారాణి పంచాయతీ సెక్రెటరీ కోట శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది, యానిమేటర్స్,అంగన్వాడి సిబ్బంది,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర



రేపల్లె, మేజర్‌న్యూస్: నెహ్రూ బొమ్మ సెంటర్లో ఈ వేస్ట్ కౌంటర్ ఏర్పాటు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇ – వ్యర్థాల నిర్వహణ పై పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ సెంటర్లో ఇ – వేస్ట్ కౌంటర్ ను ఏర్పాటు చేయటం జరిగినదని రెవెన్యూ డివిజనల్ అధికారిణి యన్. రామ లక్ష్మి అన్నారు. శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్య క్రమంలో పట్టణంలో ఏర్పాటు చేసిన ఆర్డీఓ పరిశీలించారు అనంతరం ఆర్డీఓ మాట్లా డుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా డిస్పో జ్ చేయకపోతే నేల నీరు, వతావరణం కలుషి తమై మానవాళి మనుగడ దెబ్బతింటుందని తెలి య చేశారు. ఇ – వేస్ట్ సెంటర్ కు వచ్చిన సిబ్బంది, ప్రజలు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ, తాహసీల్దార్ యం. శ్రీనివాసరావు, కమీషనర్ కె. సాంబశివరావు, శానిటరి ఇన్స్పెక్టర్ ఏ. రామచంద్రరావు, పట్టణ జనసేన అధ్యక్షులు ఆర్. మహేష్ , పట్టణ బి. జె. పి. అధ్యక్షులు వి. శివరామ్ ప్రసాద్, పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు, తెలుగు దేశం నాయకులు, మునిసిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## పోలేరమ్మ తల్లికి కుంకుమ పూజ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల అధిష్ఠాన దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి మహోత్సవములో భాగంగా శనివారము ఉదయం అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనం తరం భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు శ్రీ పోలేరమ్మ తల్లి అభివృద్ధి కమిటీ.

## గౌతు లచ్చన్న వర్ధంతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం, పెదపులివర్రు గ్రామంలో శనివారంస్వాతంత్ర సమరయోధుడు,సర్దార్ బిరుదాంకితుడు,దళిత బడుగు బలహీన వర్గాల పెన్నిధి,రైతు,రైతు కూలీల హక్కుల పరిరక్షణ పోరాటయోధుడు, జాతీయస్థాయి రాజకీయ నాయకుడు కీర్తి శేషులు"శ్రీ డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతిని పురస్కరించుకునిసర్దార్ గౌత లచ్చన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు అనగాని ఏడుకొండలు,సెక్రెటరీ ఆరేపల్లి సుబ్బారావు,గౌడ్ సేవా సమితి నాయకులు పరిశా వెంకటేశ్వరావు,గుంటూరు అర్జున్ మాజీ గౌడ,సంఘ అధ్యక్షులు పేట సుబ్బరామయ్య, గౌడ సంఘ నాయకులు బొర్రా గాంధీ,వాకా శ్రీనివాస రావు,రాయన ప్రసాదరావు,కొనకాల శ్రీనివాసరావు, రాజులపాటి వెంకటేశ్వరరావు, జంపని వీరయ్య,తదితర నాయకులు పాల్గొని, సర్దార్ గౌతు లచ్చన్న సమాజం కోసం చేసిన సేవలను కొనియాడి నివాళులర్పించారు.

## గౌతు లచ్చన్నకు నివాళులర్పించిన నామన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డులోని స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ డాక్టర్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. ఈ కార్యక్రమంలో పిట్టల వాని పాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్, బాపట్ల రూరల్ మండలం అధ్యక్షులు దాసరి ఏసుబాబు, కొక్కిరాల రాజేంద్ర, నామన శ్యామ్, పూల శ్రీనివాసరావు, నీలి శివ బ్రహ్మం, సాయి మురళి, జహీర్ బాషా, సయ్యద్ అన్సారీ, చల్లపల్లి ఏసోబు, అఖిశెట్టి శ్రీకాంత్, గజ్జ వెంకటేష్, క్రీస్తురాజు, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఐదు సంవత్స రాలు నిం డిన చిన్నారుల ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అన్నారు. భట్టిప్రోలు మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, అంగన్వాడి టీచర్లకు లకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం, నందు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమములో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలు అందరు ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు కావాలన్నారు. ప్రధానోపాధ్యాయులు అందరు గ్రామాలలో ప్రచారము చేసి పిల్లలు అందరు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరే విధముగా చూడాలన్నారు. డ్రాప్ ఔట్ పిల్లలు అందరిని పాఠశాలలో తిరిగి జాయిన్ చేయించాలన్నారు. పెండింగ్ ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారు ఆధార్ కేంద్రాలకు పిల్లల్ని తీసుకువెళ్ళి పెండెన్సీ క్లియర్ చేయించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. జడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని ఆడ పిల్లలకు బాల్య వివాహాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఊ హారాణి,ఎంఈఓ లు పులి లాజరు,ఎన్ దేవరాజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి ఆధ్వర్యంలో...



రేపల్లె, మేజర్‌న్యూస్: సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా రేపల్లె టీడీపీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నిలబడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు దున్నా జయ ప్రద, జీవి నాగేశ్వరావు, బొర్రా సూర్యరాజ్,కేసన వెంకట కృష్ణా రావు, దాసరి అమరనాథ్,పల్లపట్ల షర్మిల,కారుమూరు రవిబాబు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం,బందారు విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ పేలుడు డంప్ స్వాధీనం

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

మార్టూరు మాఫియాకు అడ్డగా మారిందా... నిఘా వ్యవస్థల కళ్ళు కప్పి భారీగా పేలుడు సామాగ్రి ఎందుకుంచారు... గతంలో గంజాయి, ఇప్పుడు పేలుడు పదార్థాలు... అక్కడ ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. స్థానిక వైకాపా నేతలకు మాజీ వైకాపా మంత్రికి ఉన్న సంబంధాలేంటి... పేలుడు పదార్థాల భారీ నిల్వలు వెనుక ఉన్న కుట్ర కోణాన్ని ఛేదించేందుకు ఎస్పీ ఆదేశాలతో పోలీసులు రంగంలో దిగారు.

పర్చూరు నియోజకవర్గం మార్టూరు హైవే సమీపంలో వైసీపీ నేత ఫ్యాక్టరీలో టన్నుల కొద్దీ భారీ పేలుడు సామాగ్రి లభ్యమైంది. గ్రానైట్ వ్యాపారం ముసుగులో పేలుడు పదార్థాలు అక్రమ రవాణా బట్టబయలు కావడంతో పర్చూరు నియోజకవర్గ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వైసీపీ నేతలు నియోజకవర్గంలో భారీ కుట్రకు తెర లేపారనే అనుమానాలు తలెత్తుతున్నాయి. నిఘ విభాగం సమాచారంతో అప్రమత్తమైన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా యంత్రాంగం రంగంలోకి దిగారు. మార్టూరు మండల సీనియర్ వైసీపీ నేత ఫ్యాక్టరీ నివాసం గోడాన్‌లో తనిఖీలు నిర్వహించారు. దీంతో టన్నులకొద్దీ పేలుడు సామాగ్రి లభ్యమైనట్లు తెలుస్తుంది. టన్నుల కొద్దీ జిలేటెన్ స్టిక్స్ డంపును పోలీసులు గుర్తించినట్లు సమాచారం. పోలీసులు తనిఖీలు కీలక సమాచారం లభ్యమైనట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గ్రానైట్ అక్రమ రవాణా ముసుగులో వైసీపీ నేతలు భారీ కుట్రలకు తరలిపారని అనుమానాలపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు.

**అసలేం జరిగిందంటే...:** మార్టూరు మండలానికి చెందిన సీనియర్ నేత ఫ్యాక్టరీ మాఫియాకు అండగా మారిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత మూడు నెలల క్రితం టన్నుల కొద్దీ గంజాయి విక్రయిస్తూ పట్టుబడినట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో కొద్దికాలంగా నిఘా విభాగం పెట్టడంతో అక్రమ పేలుడు సామాగ్రి విషయం తేటతేల్లమైంది. నిఘా విభాగం బాపట్ల జిల్లా ఎస్పీకి సమాచారం అందించడంతో ఎస్పీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. గ్రానైట్ వ్యాపారం ముసుగులో మార్టూరు మండలానికి చెందిన వైసిపి నేత పేలుడు పదార్థాల రవాణా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతల కనుసనల్లో జరుగుతున్న అక్రమ వ్యాపారాలు దందాలో కీలకంగా మాజీ మంత్రి గోవర్ధన్‌రెడ్డితో ఉన్నారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



**మాజీ మంత్రితో సంబంధాలు:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మైనింగ్ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న నెల్లూరు జిల్లాకు చెందిన వైసిపి మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో మార్టూరుకు చెందిన వైసిపి సీనియర్ నేత హనుమంతరావుకు సంబంధాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం అవుతుంది. వైసీపీలో కీలకంగా ఉన్న ఈ నేత ఆది నుంచి వివాదాలకు కేంద్ర బిందువుగా ఉంటూ అనేక అక్రమాలకు పాల్పడ్డారు. దీంతో మాజీ మంత్రితో ఇతనికి ఉన్న సంబంధాలపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. నియోజకవర్గంలో కీలక నేతగా ఉన్న ఆయనపలు అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. 307 హత్యాయత్నం కేసులు సైతం ముద్దాయిగా ఉన్నాడు. పలు హత్య కేసుల్లో తన ప్రమేయం ఉన్నట్లు గతంలో ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా ఫాం7 కేసుల్లో ముద్దాయిగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాకాణి గోవర్ధన్‌రెడ్డితో సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

**పరారీలో వైసీపీ నేతలు:** పేలుడు డంపు స్వాధీనం కావడంతో ప్రధాన సూత్రధారి పాత్రధారి వైసిపి నేతలతో పాటు పలువురు మండల నేతలు పరారయ్యారు. పోలీసులు తనిఖీలు సమాచారంతో మండలానికి చెందిన మరికొంతమంది నేతలు గ్రామం విడిచి పరారైనట్లు తెలుస్తుంది. ఇప్పటికే పనులుకొద్దీ జిలేటెన్ స్టిక్స్ పేలుడు సామాగ్రి లభించడం, కీలక సమాచారం లభించడంతో వారు పరారైనట్లు తెలుస్తుంది.

**కుట్రకోణంపై పోలీసుల దర్యాప్తు:** మార్టూరు మండల వైసిపి సీనియర్ నేత ఫ్యాక్టరీ గోడౌన్ నివాసంలో పోలీసుల తనిఖీల్లో జిలెటిన్ స్టిక్స్‌తో పాటు కీలక సమాచారం లభించింది. ఎన్నికల ముందు మార్టూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఫ్యాక్టరీలపై అధికారుల పేరుతో వైసిపి గూండాలు తనిఖీలు నిర్వహించారు. ఆ తనిఖీలలో మారణ ఆయుధాలు, కత్తులు కర్రలు కారం పొట్లాలు లభ్యమయ్యాయి. తాజాగా వైసీపీ నేత ఫ్యాక్టరీలో భారీ పేలుడు పదార్థాలు లభ్యం కావడం వెనుక పోలీసులు రాజకీయ కుట్రపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పేరుతో మార్టూరు గ్రానైట్ ఫ్యాక్టరీలలో వైసిపి గుండాలు తనిఖీలు నిర్వహించే సమయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పై దాడి చేసేందుకు యత్నించారు. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రానైట్ వ్యాపారులు వారిని అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. తాజాగా వైసీపీ నేత ఫ్యాక్టరీలో భారీ పేలుడు డంపు స్వాధీనం కావడంపై శాంతి భద్రతలకు ముప్పు కలుగుతుందనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

> మార్టూరు హైవే సమీపంలో వైసిపి నేత ఫ్యాక్టరీ
>
> నివాసం, గోడౌన్‌లో కీలక సమాచారం
>
> మాఫియాకు అడ్డాగా మార్టూరు ఫ్యాక్టరీ
>
> మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌కు మార్టూరు నేతకు సంబంధాలు?
>
> మూడు నెలల క్రితం గంజాయి లభ్యం
>
> ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు
>
> గ్రానైట్ ముసుగులో జిలేటిన్ స్టిక్స్ అక్రమ రవాణా
>
> వైసీపీ రాజకీయ కుట్ర దిశగా పోలీసుల దర్యాప్తు
>
> పరారీలో పలువురు వైసిపి నేతలు, గోప్యంగా దర్యాప్తు

**గోప్యంగా పూర్తి సమాచారం:** పోలీసుల తనిఖీలలో కీలక సమాచారాలు వెలుగులకు వచ్చినట్టు తెలుస్తుంది. అయితే పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందజేస్తున్నారు. అయితే ఎలాంటి వివరాలు బయటకు రానివ్వకుండా ఉదయం నుంచి రాత్రి వరకు తనిఖీలు చేస్తూనే ఉన్నారు. అయితే పర్చూరు నియోజకవర్గ మార్టూరు మండలంలో పేలుడు సామగ్రి లభ్యం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.









# స్వచ్ఛతలో ఒంగోలును మొదటిస్థానంలో నిలుపుదాం

**'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'లో భాగస్వాములు కావాలి**
**జిల్లా ఇన్‌చార్జ్ అధికారి, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్**
**ర్యాలీలో కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే దామచర్ల, పర్యాటక ఛైర్మన్ నూకసాని, మేయర్ గంగాడ**
**కొత్త కూరగాయాల మార్కెట్ వద్ద 'వ్యర్థాల సేకరణ కేంద్రం' ప్రారంభం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వచ్ఛత కార్యక్రమంలో 15వ స్థానంలో ఉన్న ఒంగోలు కార్పోరేషన్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని జిల్లా ఇంచార్జి అధికారి, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ పేర్కొన్నారు. 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా శనివారం ఒంగోలు పివిఆర్ హై స్కూల్ నుండి కొత్త కూరగాయల మార్కెట్ వద్ద గల ఈ వ్యర్థాల సేకరణ కేంద్రం వరకు ఈ వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీ సైక్లింగ్ చేయడం అనే నినాదంతో నిర్వహించిన ర్యాలీనీ జిల్లా ఇంచార్జి అధికారి, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ఈ వ్యర్థాల సేకరణ కేంద్రంను ప్రారంభించి మొక్కలను నాటారు. తదుపరి షాదీఖానాలో ఈ వ్యర్థాల నిర్వహణపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అధికారి, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఒక రోజుతో వచ్చేది కాదని, అది జీవితంలో భాగం కావాలన్నారు. 2014లో అక్టోబర్ 2న ప్రధాన మంత్రి, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు, ప్రజల భాగస్వామ్యంతో పాటు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంత అవుతుందని చెప్పడం జరిగిదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, స్వచ్ఛ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చినప్పుడు 10 సూత్రాలలో స్వచ్ఛత అనే అంశాన్ని 9వ సూత్రంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేడు ఎలక్ట్రానిక్స్ వినియోగం రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో ఈ వేస్ట్ అనేది పెద్ద సమస్యగా మారుచున్నదన్నారు. నిరుపయోగంగా ఉన్న ఈ వ్యర్థాలను సురక్షితంగా రీ సైక్లింగ్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. చెత్తను చెత్తగానే పడవేస్తే అది వాసన వచ్చి రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాని ఆ చెత్తను సక్రమంగా సురక్షితంగా ప్రాసెస్ చేస్తే ఆ చెత్త నుండి మనం సంపదను రాబట్టవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ స్వచ్ఛ కార్యక్రమంలో ఒంగోలు కార్పోరేషన్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని, అలాగే నగర ప్రజలు కూడా తమ ఇంటిని ఎలాగైతే శుభ్రంగా ఉంచుకుంటామో, అలాగే మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా తమవంతు భాధ్యతతో ముందుకు రావాలన్నారు. చెత్త తో పాటు ఈ వ్యర్థాల పై ప్రజల్లో మార్పు, అవగాహన వచ్చినప్పుడు సాధ్యమౌతుందన్నారు. ఒంగోలు కార్పోరేషన్ పరిధిలో డ్రైనేజి వ్యవస్థ కూడా మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. నగర మేయర్ గంగాడ, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీలు మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, డివిజన్ కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు నారాయణ, శ్రీహరి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ జేడి డా బేబీ రాణి, డిటిసి సుశీల, డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అంజల, ఐసిడిఎస్ పిడి హేన సుజన, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధే కూటమి ధ్యేయం: ఎమ్మెల్యే

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి గా అభివృద్ధిపరచటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. శనివారం వేమూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్రం వెనుకబడిందని, కూటమి ప్రభుత్వం కృషితో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయటమే ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. వేమూరు లో పలు కార్యక్రమాలలో ఆనందబాబుపాల్గొన్నారు. వేమూరు ఎంపీడీఓ ఆఫీస్ లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం ను ప్రారంభించారు. బాపట్ల జిల్లా ఐసీడి యస్, అమర్తలూరు పోషణ పక్వాడ7 వ పౌష్టికాహార పక్షోత్సవం లోఅయన పాల్గొన్నారు. వేమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలోస్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లోఈ-వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమము లోఈ-వ్యర్థాల రీసైక్లింగ్ నిర్వహణ విధానం-ఉజ్వల భవిష్యత్తు కోసం-ఉన్నతమైన ఆలోచన చేద్దాంఈ-వ్యర్థాలను రీసైకిల్ చేద్దాం అనే నినాదంతో కార్యక్రమం లో పాల్గొని అందరితో ప్రతిజ్ఞ చేపించారు. పోతుమర్రు నుండి జంపని రోడ్డు విద్యుదీకరణ పనుల ప్రారంభోత్సవము కార్యక్రమంలో ఆనంద బాబు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వేమూరు మండల పరిధిలోని కూటమి నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.







## పర్యావరణానికి హాని కలిగించే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్మూలించాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణం లోని దోర్నాల బస్టాండ్ వద్ద నిర్వహించిన స్వచ్ఛాంధ్ర 'కార్యక్రమంలో పాల్గొని మొదటగా ప్రజల చేత ప్రతిజ్ఞ కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలైన పనికిరాని కంప్యూటర్ మానిటర్లు, సిపియూలు, పాత టీవీలు, పనికిరాని ఫ్రిజ్‌లు, పనికిరాని వైద్య పరికరాలు, పాడైన ఎల్‌ఈడి బల్బులు తదితర వస్తువులు ఉన్నవారు తమ సచివాలయానికి సమాచారం అందించిన వెంటనే మున్సిపల్ సిబ్బంది వాటిని వెంటనే తీసుకువచ్చి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ధ్వంసం చేస్తారని పర్యావరణహితం కోరే ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలని అన్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేయాలని ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ్ ఆంధ్రగా తీర్చిదిద్దాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## వైభవంగా కోదండరామస్వామి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు



అద్దంకి, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అద్దంకి మండలం కొంగపాడు గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం శనివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. గత నాలుగు రోజుల నుండి ఉపన్యాస కార్యక్రమాలు జరుపుకొని, శనివారం కుంకుమ పూజా కార్యక్రమాలు జరిగినాయి, టిటిడి దాస సాహిత్య ప్రాజెక్టు కోఆర్డినేటర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప ఆద్యాత్మక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం, వారు హిందూ ధర్మ ప్రచారములో బాంగగా దేశంలోని అన్ని ప్రాంతాలలో అనేక ఆద్యాత్మక కార్యక్రమాలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మాచార్యులు మాదాల దానయ్య, పుట్టా వీరాంజనేయులు, పెద్ది శెట్టి వెంకటాద్రి, ఆలయ కమిటీ తరఫున నర్రా బ్రహ్మానందం, అల్లంనేని కాశియ్య , ఇతర కమిటీ సభ్యులు, స్థానిక భజన మండల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, పుజా కార్యక్రమము అనంతరం భక్తులకు ప్రసాదం అందచేసారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని వివేకానంద కాలనీలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. 23వ వార్డు పరిధిలో వీధుల లో గౌరవ ప్రభుత్వం ఈ మాసమునకు ఇచ్చిన థీమ్ అయినటువంటి ఆర్ ఆర్ ఆర్ ఈ వేస్ట్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగింది. అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి అధ్యక్షత వహించిన బహిరంగ సభ లో నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల పట్టణాన్ని ఆరోగ్య బాపట్ల గా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ కూడా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. పర్యావరణానికి, ప్రజలకు, జంతువులకు కూడా హాని తల పెడుతున్న అతి పెద్ద సమస్య అయినటువంటి ప్లాస్టిక్ భూతాన్ని ప్రతి ఒక్కరం కూడా స్వచ్ఛందంగా నిషేధిద్దామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవల ప్మెంట్ చైర్మన్ సలగల. రాజశేఖర బాబు, రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తహశీల్దార్. షేక్.సలీ మా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధి కారులు, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, చాపల సుబ్రహ్మణ్యం, వల్లభనేని ధర్మేందర్ రెడ్డి, కామినేని సాయి, గిరిజారాణి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం: ఎమ్మెల్యే ముత్తుముల




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం గిద్దలూరు పట్టణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నగర పంచాయతీ అధికారులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా సస్యశ్యామలంగా, ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మక తీసుకొచ్చారన్నారు. ప్లాస్టిక్ వస్తువులు మనకి ఎంత ఉపయోగకరంగా ఉంటాయో అవి ఎక్స్పైర్ అయిపోయిన తర్వాత చాలా ప్రమాదకరమన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఇ- వేస్ట్ నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డిజేఆర్ ట్రస్ట్‌కు రూ.50 వేలు విరాళం

**- దామచర్ల నాగ సత్యలతకు అందజేసిన మోసే**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిజేఆర్ ట్రస్ట్‌కు కొప్పోలుకు చెందిన పంది మోసే రూ 50 వేలు విరాళం అందజేశారు. శనివారం ఎమ్మెల్యే దామచర్ల సతీమణి నాగ సత్యలతను మర్యాదపూర్వకంగా కలిసి నగదును ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ ద్వారా ఏంపికైనా 100 మంది విద్యార్థులకు డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పూర్తిగా అయ్యే ఖర్చు అంత ట్రస్ట్ భరించడం జరుగుతోంది. దాతల సహకారంతో ఇంకా మెరుగైన ప్రజా చేసే అవకాశం వస్తుందని దామచర్ల నాగసత్యలత పేర్కొన్నారు. విరాళం అందజేసిన మోసేను అభినందించారు.

## శ్రీ లక్ష్మీనరసింహాస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే దామచర్ల కుటుంబం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయన సతీమణి నాగసత్యలత, కుమార్తెలతో



కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముం దుగా ఆలయన కమిటీ ప్రతినిధులు దామచర్ల కుటుంబ సభ్యులకు సాదర స్వాగతం పలికారు. గజమాలతో ఘనంగా సత్కరించారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.



## ఒంగోలులో 'టిజేఆర్ ట్రస్ట్' చలివేంద్రాలు







ఒంగోలు, మేజర్‌న్యూస్: వేసవి దృష్ట్యా డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో 25 చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడలీల్లో ఏర్పాటు చేసిన పలు ప్రాంతాల్లోని చలివేంద్రాలను శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ దంపతులు ప్రారంభించారు. ముందుగా బికె అపార్ట్మెంట్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడ నుండి కలెక్టర్ కార్యాలయం, కోర్ట్ సెంటర్, కొణిజేడు బస్ స్టాండ్, కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్, చివరిగా గుంటూరు రోడ్డు పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించి అందరికి త్రాగు నీటి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్ద్రి తీర్చేందుకు నగరంలోని పలు ప్రాధాన కూడలీల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రజల క్షేమం కోసం అవసరమైన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. దామచర్ల వెంట వారి కుమార్తెలు దామచర్ల అనీషా లక్ష్మి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు కుట్టుమిషన్ శిక్షణతో ఆర్థికంగా ఎదగాలి




**మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి**

కొనకనమిట్ల మేజర్‌న్యూస్: మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న కుట్టు మిషన్ లో శిక్షణ తీసుకొని ఆర్థికంగా ఎదగాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కోరారు. శనివారం మండలం లోని గొట్ల గట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్) అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న కుట్టుమిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అన్ని కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగింది. అన్నారు. ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని దివాలా తీయించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీని విమర్శించే అర్హత లేదని కొట్టిపారేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గొట్లగట్టు అభివృద్ధికి తాను కృషి చేస్తున్నానన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు బయటకు వెళ్లకుండా ఉండేందుకు గ్రామంలో జూనియర్ కాలేజ్‌ని మంజూరు చేయించడం జరిగిందన్నారు. అలాగే రైతులు సహకరిస్తే రిలయన్స్ బయోగ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. దీనివల్ల ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వెనుకపడ్డ పశ్చిమ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇటీవల అమెరికాకు వెళ్లి పలు కంపెనీలతో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ ఈశ్వరమ్మ, తహసిల్దార్ సురేష్, చిన్నారి కట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు పరిటాల సుబ్బయ్య, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మువ్వ కాటంరాజు, కనకం నరసింహారావు, వెలుగొండ దేవస్థానం చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, భీమా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు, ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు

**– మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**



టంగుటూరు, మేజర్‌న్యూస్: క్రైస్తవ సోదరులకు, ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. మానవుల రక్షణ కోసం యేసు క్రీస్తు సిలువపై బలియాగమై, పునరుత్థానమైన సందర్భంగా ఈస్టర్ పండుగ జరుపుకుంటున్న క్రైస్తవులందరికీ, ప్రకాశం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈస్టర్ పండుగ. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి సామరస్యాలను తీసుకురావాలని ఆ యేసు క్రీస్తు ఆశీర్వాదం ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రజలపై ఉండాలని అందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

## గాలివాన వల్ల నష్టపోయిన రైతుకు తక్షణ పరిహారం చెల్లించేందుకు చర్యలు

**ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి**



గిద్దలూరు మేజర్‌న్యూస్: ఇటీవల గిద్దలూరు మండలం బురుజుపల్లె గ్రామంలో కురిసిన గాలి వానలతో అరటి తోట తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ గిద్దలూరు మండల అధ్యక్షులు శ్రీ మార్తల సుబ్బారెడ్డి గారు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డితో కలిసి నష్టపోయిన రైతు షేక్ మాదార్ వలి తోటను సందర్శించారు.రైతు షేక్ మాదార్‌వలి మాట్లాడుతూ, తాను అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన అరటి తోట గాలి వానల కారణంగా పూర్తిగా దెబ్బతినడంతో సుమారు రూ.3లక్షల నష్టం వాటిల్లిందని వాపోయారు. ఈ విషయంపై శాసనసభ్యులు అక్కడికక్కడే సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడారు. రైతుకు తక్షణ పంట నష్టపరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే సమయంలో ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతులకు కూటమి ప్రభుత్వం పూర్తిగా అండగా నిలుస్తుందని, ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు తహసీల్దార్ శ్రీ ఆంజనేయరెడ్డి గారు, ఏడిఏ బాలాజీ నాయక్, ఎంపీడీవో రమణారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

# 'పిఎం సూర్య ఘర్'ను వేగవంతంగా అమలు చేయాలి



**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలని, రోజువారిగా పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశమై జిల్లాలో పీ.ఎం సూర్య ఘర్ పథకం అమలు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 78,766 దరఖాస్తులు రాగా, అందులో 1115 దరఖాస్తులు గ్రౌండింగ్ చేయగా, 736 మందికి సబ్సిడీ జమ కావడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 10వేల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, అందుకనుగుణంగా మండలాల వారీగా, గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో తూర్పు నాయుడుపాలెం, శంఖవరం, నాగంబొట్లపాలెం, సింగరాయకొండ, బేస్తవారిపేట గ్రామాలను ప్రత్యేక గ్రామాలుగా ఎంపికచేసి 5 గ్రామాలలో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతిపై ఈసందర్భంగా కలెక్టర్ సమీక్షించారు. ఎక్కడైనా సబ్సిడీ రిలీజ్ చేయడంలో సమస్యలు ఉంటే వెంటనే ఎల్డిఎం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు.సమావేశంలో ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, ఎల్డిఎం రమేష్, సోలార్ విద్యుత్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చందన అలంకరణలో స్వామివారు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పట్టణ పరిసప్రాంతాల్లోని ప్రజలు సుఖ శాంతులతో చల్లగా ఉండాలని శ్రీ చెన్నకేశవ స్వామి వారికి చందనంతో అద్ది ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు. ప్రతి ఏట జరిగే బ్రహ్మోత్సవాలలో స్వామివారికి చందనోత్సవం చేయడం పురాతన కాలం నుండి ఆనవాయితీగా వస్తుందని దేవస్థాన ప్రధాన అర్చకులు తెలిపారు.



## జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఒంగోలు కమిటీ ఏకగ్రీవం

**అధ్యక్ష, కార్యదర్శులుగా సుధాకర్‌రావు, రమేష్‌బాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఒంగోలు నగర, రూరల్ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగర అధ్యక్షునిగా పోలవరపు సుధాకర్‌రావు, కార్యదర్శిగా టి.రమేష్ బాబులు నియమితులైయ్యారు. శనివారం ఒంగోలులోని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న రెడ్‌క్రాస్‌లో కమిటీ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని అభినందించారు. నూతన కమిటీని పరిశీలిస్తే నగర అధ్యక్ష, కార్యదర్శులుగా పోలవరపు సుధాకర్‌రావు, టి.రమేష్‌బాబు, కోశాధికారి సిహెచ్. యోగి రామయ్య, గౌరవాధ్యక్షునిగా ఏ.రాజా, మీడియా ఇన్‌చార్జ్‌గా దాసరి సుధాకర్, ఉపాధ్యాక్షులుగా ఎం.శ్రీనివాసరావు, హరి నారాయణ, సహాయ కార్యదర్శిగా టి.వి సుబ్బారావు, కె. వంశీకృష్ణను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మేముల మాల కొండయ్య, కార్యదర్శి కె.బాల చంద్రం, సిఐటియు జిల్లాఅధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కనిగిరి ప్రాంత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైద్య శిబిరాలు

**ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

**చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం**

**వంద మందికి కంటి ఆపరేషన్ ఎంపిక**

కనిగిరి,మేజర్‌న్యూస్:ప్రజల ఆరోగ్యమే నా ధ్యేయం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తుంటానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని, జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్స్‌లో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరానికి పెద్దసంఖ్యలో ప్రజలు హాజరై, కంటిపరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డా. తనీమ ఆధ్వర్యంలో వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించి 100 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించారు. వీరిని ఏప్రిల్ 20న డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాలలో పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి తరలించనున్నారు. ఈ కార్యక్రమంలో శంకర ఆసుపత్రి సిబ్బంది డి. రాంబాబు, పారా మెడికల్ సిబ్బంది, వాలంటీర్లుగా తెలుగు మహిళలు కరణం అరుణ, రమదేవి, స్వప్న, తులసి, పార్వతి, నాగమణి, షరీఫ్, రోశయ్య, రెహ్మాన్, బాబు, బత్తుల సత్యం, రాజ, హరి తదితరులు పాల్గొన్నారు.





## రెండో రోజు ఎడ్ల పోటీలు ప్రారంభం



మార్కాపురం, మేజర్ న్యూస్: మార్కాపురం పట్టణం ఎస్.వి.కె.పి కళాశాల ప్రాంగణం నందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవం సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి పశు బల ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ . ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, టీడీపీ నాయకులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మాలపాటి వెంకటరెడ్డి, పటాన్‌ఖాన్, జనసేన నాయకులు ఐతా సుబ్బిశెట్టి, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఆవుల వెంకట్ మరియు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్మూలించండి: ఎంపిడివో నాసర్‌రెడ్డి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల్లో పర్యావరణానికి 'హాని కలిగించే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్మూలించండి' దోర్నాల బస్టాండ్ వద్ద నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని మొదటగా ప్రజల చేత ప్రతిజ్ఞ కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం.నాసర్‌రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలైన పనికిరాని కంప్యూటర్ మానిటర్లు, సిపియులు, పాత



టీవీలు, పనికిరాని ఫ్రిజ్‌లు, పనికిరాని వైద్య పరికరాలు, పాడైన ఎల్ఈడి బల్బులు తదితర వస్తువులు ఉన్న వారు తమ సచివాలయానికి సమాచారం అందించిన వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది వాటిని వెంటనే తీసుకువచ్చి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ధ్వంసం చేస్తారని పర్యావరణహితం కోరే ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలని అన్నారు. తద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేయాలని ఆంధ్ర ప్రదేశ్‌ను స్వచ్ఛ్ ఆంధ్రగా తీర్చిది ద్దాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం-2 సెక్రటరీ కృపాచారి, గోపి, గ్రామపం చాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఇమ్మడి కాశీనాథ్‌ను ఆహ్వానించిన కమిటీ సభ్యులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు కంబం పట్టణ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి మరియు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠా సభ్యులు అరెస్టు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణానికి సమీపంలో ఉన్నటువంటి రైల్వే స్టేషన్ వద్దగల రైల్వే స్టేషన్ బ్రిడ్జి కింద గంజాయి సరఫరా చేస్తున్న నలుగురు గంజాయి ముఠా సభ్యులను మార్కాపురం సిఐ సుబ్బారావు తమ సిబ్బందితో కలిసి పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. వీరు అరకు నుండి నిషేధిత మార్గం ద్వారా మార్కాపురం చుట్టుపక్కల ప్రాంతాలకు గంజాయి సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. వీరి వద్ద ఉన్నటువంటి ఐదు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మార్కాపురం పట్టణ ఎస్సైలు సైదుబాబు, డాక్టర్ రామ్ మోహన్ రావు, మార్కాపురం రూరల్ ఎస్సై అంకమరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ఎంపిడివో



వెగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ మరియు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నెలలో మూడవ శనివారం నాడు "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పరిసరాలను శుభ్రపరిచి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గురించి వివరించడం జరిగింది అనంతరం సచివాలయ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల పరిషత్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా, కంప్యూటర్ ఆపరేటర్లు శేఖర్, మహతి, కోటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి పారిశుధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది,

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు బల్లికుర వ సర్పంచ్ పందిరి అంజి బాబు అన్నారు. మండల కేంద్రం నాలుగు కూడలిలో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని శని వారం ఆయనతో పాటు మండల నాయకులు అధికారులు శని వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశా రు. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివే ంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు వారు తెలిపారు.

## పోషకాహారం తల్లి బిడ్డకు శ్రేయస్కరం



కనిగిరి, మేజర్‌న్యూస్: గర్భవతులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎమ్‌విఎస్ పార్వతి తెలిపారు. పోషణ పక్వాడ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం బల్లిపల్లి అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులు, తల్లులు, కిషోర్ బాలికలు, గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. మహిళ గర్భవతి అయిన దగ్గర నుండి బిడ్డకు రెండు సంవత్సరముల నిండే వరకు మధ్య ఉన్న కాలం వెయ్యిరోజులని, ఈ రోజుల్లో తల్లి బిడ్డకు అందే పోషణ వల్ల బిడ్డ ఆరోగ్యం, శిశువు శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడటమే గాక, వారి ఎదుగుదల, ఆరోగ్యం, చదువు నేర్చుకునే సామర్థ్యం మీద ప్రభావం చూపుతుందని అన్నారు. సరైన పోషణ లేకపోతే కలిగే పర్యవసానాలను గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారమును గర్భిణీ స్త్రీలు, బాలింతలు తప్పనిసరిగా తినాలన్నారు.పిల్లలందరినీ పాఠశాలకు పంపి చదివించాలని, పనులకు పంపకూడదని, బాల్యవివాహాలు చేయవద్దని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి బంగారు బాల్యం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.కొండారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు షర్మిల, అరుణ, సుజాత, శివకుమారి, గ్రామంలో గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు, గ్రామ పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

## సుందరయ్యకాలనీలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చింతల, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని దోర్నాల -1 సచివాలయం పరిధిలోని సుందరయ్య కాలనీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు జిల్లా మలేరియా అధికారి మధుసూదనరావు, ప్రకాశం జిల్లా ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. నేను నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, స్వచ్ఛతపై, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి శాస్త్రీయంగా తొలగించటంపై అవగాహన కల్పిస్తానని ప్రమాణం చేస్తున్నానన్నారు. సీజనల్ డిసీజెస్ పట్ల, వడదెబ్బ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, ఆరోగ్య కార్యకర్త నాగలక్ష్మి, యం. యల్.హెచ్.పి.సౌజన్య, ఆశా కార్యకర్త, అంగన్వాడీ కార్యకర్త, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ వివాహ వేదికను సద్వినియోగం చేసుకోండి



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఉద్యోగుల, సాంస్కృతిక, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులో పద్మావతి ఫంక్షన్ హాల్‌లో మే 4వ తారీకు ఆదివారం ఒంగోలులో జరిగే 5వ ఉచిత వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని సంఘం ప్రతినిధులు డాక్టర్ హైమ సుబ్బారావు డాక్టర్ తాడివలస దేవరాజు పిలుపునిచ్చారు. చీరాల హైమ హాస్పిటల్ ఆవరణలో ఉచిత వివాహ వేదిక కరపత్రాన్ని ప్రారంభించిన డాక్టర్ హైమ సుబ్బారావు, డాక్టర్ తాడివలస దేవరాజు ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు డాక్టర్ దేవరాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మూడు వేల మందికి పైగా ఉచితంగా వివాహ వేదిక ద్వారా వివాహాలు చేసినటువంటి వివాహ పరిచయ వేదిక నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ వధువరుల కోసం ఎదురుచూస్తున్నటువంటి తల్లిదండ్రులు, వాళ్ళ పిల్లలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉచిత వివాహ వేదిక కన్వీనర్ నాదెండ్ల రాఘవ, పోతకమూరి మధుబాబు, మార్కాపురం వెంకట రామారావు పాల్గొన్నారు.



## శ్రీగిరిపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం-శ్రీగిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో చైత్రమాసం శనివారాన్ని పురస్కరించుకుని స్వామివారికి దేవస్థానంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కోశాధికారి యల్లాప్రగడ సీతాపతి మాట్లాడుతూ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 16-21 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తుమ్మల గ్రామానికి చెందిన సీతారామ భజన భక్త సమాజం వారు ఆలపించిన భజన సంకీర్తనలు పలువురు భక్తులను అలరించాయి. అనంతరం అన్నవితరణ గావించారు. కార్యక్రమంలో తూనుగుంట్ల జగన్, మట్ట శ్రీనివాసరావు, మరకా సాయి, యల్లావుల అంకమ్మరావు, దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, ధర్మ ప్రచారకులు జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రమును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెంలో జాతీయ రహదారి పక్కన ఇటీవల నూతనంగా ప్రారంభించిన శ్రీ షణ్ముఖ ఫ్యూయల్ స్టేషన్ ( పెట్రోల్ బంక్ ) లో వేసవికాలం కావడంతో కష్టమర్ల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రమును వైయస్సార్ సిపి బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రారంభించారు. కస్టమర్లకు, నాయకులకు కోన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో పెట్రోల్ బంకు నిర్వాహకులు పేరాల వెంకట సురేష్, వైయస్సార్ సిపి కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు, వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు, వైయస్సార్ సిపి జిల్లా కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, వైఎస్ఆర్ సీపీ బాపట్ల నియో జకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు ఆట్ల నాగేశ్వరరెడ్డి, బాపట్ల నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు , పెదపులుగు వారి పాలెం సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, గణపవరం సర్పంచ్ దేవరకొండ అంకమ్మ, ఎంపీటీసీ ఎస్.కె ఆసిఫ్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఆహ్వానం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష సోమవారం జరుగుతుందని ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. పరీక్ష ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు జరుగును. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటలకు చేరుకోవాలని, ఆధార్ కార్డు జెరాక్స్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తమ వెంట తీసుకురావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

సూర్య www.suryaa.com


# పుస్తక వారోత్సవాలను జయప్రదం చేయండి

## జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ జవహర్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 23-ప్రపంచ పుస్తక దినోత్సవం నుండి ఏప్రిల్ 30-మహాకవి శ్రీశ్రీ జయంతి వరకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పుస్తక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ తెలిపారు. చీమకుర్తి శ్రీ వాసవి కళ్యాణ మండపంలో రాత్రి జరిగిన జెవివి మండల నాయకులు చలువాది రమేష్ కూతురు వివాహ కార్యక్రమానికి జెవివి జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు,కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రత్యేకంగా సమావేశమై పుస్తక వారోత్సవాల పోస్టర్లు,కరపత్రాలు ఆవిష్కరించారు. జెవివి జిల్లా నాయకులు కె. సుబ్రహ్మణ్యం, సి. హెచ్.జయప్రకాశ్ లు మాట్లాడుతూ ఈ వేసవి సెలవుల్లో పాఠశాల- కాలేజీ విద్యార్థులు పుస్తకాలు కొని చదివేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు ప్రోత్సహించాలని ఇది వారి వ్యక్తిత్వ వికాసానికి, కెరీర్ డెవలప్మెంట్ కు,సామాజిక స్పృహ కలిగించేందుకు ఉపయోగపడుతుందనీ, ఈ పుస్తక వారోత్సవాలను జయప్రదంచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెవివి జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎన్.టి.వెంకటేష్, జిడ్డిపిటిసి వేమా శ్రీనివాసరావు, ప్రముఖ వ్యాపారవేత్త చలువాది బదరి నారాయణ, మండల నాయకులు బి.ఆంజనేయులు, సిలార్, అక్బర్, చలువాదిశ్రీను, చల్లా శ్రీనివాసులు, వీరారెడ్డి, ఏ.నరసింహారావు, కె.ఏడుకొండలు, వసంతరావు, మన్నం సుబ్బారావు,దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



## ఒంగోలులో ఘనంగా 'రన్ ఫర్ జీసస్'

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం ఘనంగా జరిగింది. జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ దగ్గర నుండి నెల్లూరు బస్టాండ్ మీదుగా బండ్ల మిట్ట, గాంధీ రోడ్డు మీదగా ఆర్.సి.ఎమ్ చర్చి సెంటర్ వరకు తిరిగి మాసాన్ దర్గాసెంటర్ మీదగా ఎస్పోలు ప్రార్థన మందిరం మీదుగా కబాడీపాలెం ఇండియన్ పెంతుకోస్తు చర్చి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమనకు ఆరాధన టీవీ కోఆర్డినేటర్ తేళ్ళ ఇమ్మానుయేల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ డి. జాన్ ఆగస్టిన్ పాల్గొని ప్రార్థనతో ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డి.ఆషేర్ పాల్, పాస్టర్ ఎస్. ఐజాక్ బాబు, పాస్టర్ జి.భగవాన్ దాస్, ఆర్.జోసెఫ్, కే.క్రిస్టఫర్, డీ.ఆశీర్వాదం,ఐ. ఫ్రాంక్లిన్, టీ. తిమోతి, ఎం.ప్రేమ్ కుమార్, కూచిపూడి శరత్ కుమార్, పాలపర్తి విజేష్ రాజ్, టి.సుమతి, కే.సత్యకుమారి గ్లాడిస్టన్, పాస్టర్ కే.దానియల్ రాజేంద్ర, జె.యం.బిసి చర్చి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఐ.పి.సి చర్చి నందు క్రైస్తవులందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

## స్వచ్ఛ పొదిలికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు



పొదిలి, మేజర్ న్యూస్ : స్వచ్ఛ పొదిలికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర పంచాయతీ కమిషనర్ డి శ్రీనివాసులు కోరారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ ఎలక్ట్రికల్ వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రతి ఒక్కరూ నిర్మూలించాలని కోరారు. అనంతరం ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు, టిడిపి జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ,పట్టణ టీడీపీ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, కన్వీనర్లు షేక్.అల్లాబకాష్ ,దార రమేష్, బొడ్డు సుబ్బయ్య,,ప్రసాద్ , మున్సిపల్ సిబ్బంది సుబ్బారావు, బాషా,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి



గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు కోర్ట్ ఆవరణలో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ మాట్లాడుతూ మే 10వ తేదీన జరుగబోయే జాతీయ లోక్అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయటానికి చర్యలు తీసుకోవాలని బ్యాంక్‌లు, రెవెన్యూ, మున్సిపల్, టెలిఫోన్‌శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలి: చుండూరి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరికి కనీస అవగాహన కలిగించే నిజంగా జూలై మాసంలో భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై వకృత్వపు పోటీలు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, ఓపీడీఆర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సభ ఆశించిన తీరులో భారత పౌరులు అభివృద్ధి చెందకపోవడానికి కారణం రాజ్యాంగం సక్రమంగా అమలు కాకపోవడమేనని,సక్రమంగా అమలు చేయించుకోవాలంటే రాజ్యాంగం గురించి కనీస అవగాహన కలిగి ఉండటమే తప్ప మరో మార్గం లేదన్నారు. విజేతలకు జాతీయ సమాచార హక్కుల కమిషన్ విశ్రాంత కమిషనర్ మాడభూషి శ్రీధర్ చేతుల మీదుగా నగదు బహుమతితో పాటు, సర్టిఫికెట్లు కూడా ఆగస్టు నెలలో ఇవ్వనున్నట్లు తెలిపారు. జూలైలో నిర్వహించే ఈ వకృత్వ పోటీలకు జూనియర్ విభాగం, సీనియర్ల విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు, ప్రజా సంఘాల నాయకులు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పల్లెపోటి పేరయ్య, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు బి. పద్మ, ప్రధానోపాధ్యాయు రాలు మారేపల్లి సూర్య కుమారి, ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎల్. రాజశేఖర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అప్పారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు కూలింగ్ ఫ్రిజ్‌లు అందజేత



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, సిఎస్ పురం,ఉప్పలపాడు సచివాలయంలకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా చల్లని తాగునీరు అందించడానికి సుమారు 30,000 వేల రూపాయలు విలువగల మూడు కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌లను మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అందజేశారు.శనివారం ఆయా కార్యాలయాల్లో అధికారులకు కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌లు అందజేశారు. ఈసందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి, అధికారులు, సిబ్బందికి కూలింగ్ ఫ్రిజ్ అందజేసి చల్లని తాగునీరు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో దాత చెరుకుపల్లె వెంకటరెడ్డి, తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి,ఇఒపిఆర్డీ రమణయ్య, సిఎస్ పురం కార్యదర్శి బ్రహ్మారెడ్డి,రెవెన్యూ సిబ్బంది పద్మనాభం, షేక్ రఫీ,తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదిని సన్మానించిన కూటమి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టిన షేక్ షబ్బీర్‌ను శనివారం జనసేన పార్టీ నాయకులు హల్చల్ జహీర్, మదర్‌వలి, రియాజ్, నాగార్జున యాదవ్ బెనర్జీలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రముఖన్యాయవాది షేక్ షబ్బీర్‌ను ప్రభుత్వన్యాయవాదిగా నియమించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.



## ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు వద్దు: ఎంపిడిఓ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బల్లవరం పంచాయతీ నరసమంబపురం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాస్ నాయక్ తో కలిసి శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు అనంతరం పంచాయతీలో నిర్మిస్తున్న నీటి తొట్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



సిఎస్ పురం,మేజర్‌న్యూస్:ప్రజలకు పాదచారులకు వాహనదారులకు వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉన్నందున రహదారుల వెంబడి తాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు ప్రముఖులు అన్నారు.శనివారం సిఎస్ పురంలోని పామూరు వెళ్లేరహదారి నందు శేషారెడ్డి గాలిమిషన్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, స్థానికులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందని దాతలను అభినందించారు. ఈకార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు,స్థానికులు పాల్గొన్నారు.

## దోర్నాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: శాఖ గ్రంథాలయం దోర్నాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా గ్రంథాలయంలోని పరిసర ప్రాంతాలను మరియు గ్రంథాలయంలోని ర్యాకులో పుస్తకాలు టేబుల్స్ అన్నింటిని శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రంథ పాలకుడు డి.వెంకట సుబ్బారెడ్డి. ఆధ్వర్యంలో వి. శేసిరెడ్డి, జె.శ్రీనివాసరావు. బి.ఆదిలక్ష్మి, టి.పిచ్చయ్య .మొదలగువారు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ ను శనివారం స్థానిక విశ్వనాధపురంలోని ఇమాం క్లినిక్‌లో జనసేనపార్టీ నాయకులు హల్చల్ జహీర్, మదర్‌వలి, రియాజ్, నాగార్జున యాదవ్, బెనర్జీలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి సత్కరించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.


మా పెద్దాయనకు
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
ఆం.ప్ర. రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
అభివృద్ధి ప్రధాత, పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, మా డైనమిక్ లీడర్,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మీరు భవిష్యత్‌లో మరెన్నో పుట్టినరోజు వేడుకలు
జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటూ....
HAPPY
Birthday
BOSS
అద్దంకి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ

# ఎన్టీఆర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో గతంలో జగనన్న కాలనీగా ఏర్పడి ప్రస్తుతం పిఎంవై ఎన్టీఆర్ నగర్ గా పేరు మార్చబడిన చోట నివాసానికి అవసరమైన కనీస సదుపాయాలు ఏర్పాటు చేయించాలని రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ కు కాలనీవాసులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇళ్ళు కట్టుకోవాలని లేకపోతే స్థలాలు వెనక్కి తీసుకుంటాం అని ఒత్తిడి చేయడంతో రూ.లక్షలు అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నామని సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, మంచినీళ్లు సదుపాయాలు లేకపోవడంతో ప్రస్తుతం తీవ్రఇబ్బందులు పడుతూ వర్షాకాలంలో సొంత ఇళ్ళు కూడా ఖాళీ చేయవలసినా పరిస్థితి వస్తుందని తమ సమస్యలను మంత్రి అనగాని సత్యప్రసాద్ పట్టించుకుని శాశ్వత సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయాలని కోరారు. అప్పటివరకు వర్షాకాలంలో కనీసం నడవడానికి ప్రధాన రోడ్లు



మీద గ్రావెల్ ద్వారా అయినా మెరక వేసేలాగా అధికారులుకు సూచించాలన్నారు. సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ పట్టణంలో పలు వార్డుల్లో ప్రజలు 1159 మంది సెంటు స్థలంలో అప్పులు చేసి ఇళ్ళు కట్టుకుని నివాసం ఉంటున్నారు, కానీ గతంలో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయకపోవడం,మట్టి రోడ్లు కూడా మెరకలు లేకపోవడంతో ఇప్పుడు వర్షాలు వస్తే వర్షం నీళ్లలో నెలలు తరబడి దోమలు, పాముల మధ్య నివాసం ఉండవలసిన పరిస్థితి ఏర్పడింద న్నారు. గత ప్రభుత్వం సదుపాయాలు కల్పించడం లో విఫలమయ్యారు. కనీసం ఇప్పటి కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ నగర్ గా పేరు మార్పు చేశారు. కావున అన్ని విధాల సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్లాట్ నెంబరు ఆధారంగా డోర్ నెంబరు కేటాయించి ప్రతిఇంటికి ఉచిత మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని అప్పటి వరకు ప్రస్తుత వేసవిలో ట్యాంకర్స్ ద్వారా మంచినీరు అందించాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయాలి. దోమల నివారణ కోసం పాగింగ్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్(జగనన్న కాలనీ) అభివృద్ధి కమిటి కన్వీనర్ వి.దనమ్మ, కో కన్వీనర్ కె.రవికుమార్, సహాయ కార్యదర్శి కె.నాంచారమ్మ, వనజాక్షి, కృష్ణకుమారి, రాధ, కె.వీరాంజనేయులు,సిపిఎం నేతలు డి.అగస్టీన్, కె.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



## ఆరో రోజు ఏరియా వైద్యశాలలో అవగాహన సదస్సు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో బాపట్ల అగ్నిమాపక కేంద్ర కార్యాలయం చే(ఏప్రిల్ 14 నుండి 20 వరకు) నిర్వహించబడుతున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి అనే నినాదంతో 6వ రోజు బాపట్ల అగ్నిమాపక కేంద్రం అధికారి వై వెంకటేశ్వరరావు శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో అగ్ని ప్రమాదములు జరిగినప్పుడు తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. వాలు పోస్టర్స్, కరపత్రాలు వైద్యశాల సిబ్బందికి అందించారు.

## వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ మాట్లడుతూ అందరు కూడా ఈ-వేస్ట ఉత్పతి తగ్గించుకోవాలని, ఈ-వేస్ట సార్టింగ్ చేసి రీసైక్లింగ్ సెంటర్ కు పంపించాలని సూచించారు. ఈ-వేస్ట ను శాస్త్రీయంగా తొలగించకపోవడం వల్ల ఈ-వేస్ట లో ఉండేవంటి భారీ లోహాలు లీడ్, మెర్క్యూరీ, కాడిమయం, ఆర్గానిక్స్, బెరిలియం భూమి, నీటిమూలాలో చేరి,ఈ-వేస్టను తగలబెట్టేటప్పుడు వచ్చే విష వాయువులు వల్ల భూమి కాలుష్యం, నీటి కాలుష్యం,గాలి కాలుష్యం,వన్య ప్రాణులకు హాని,మానవ ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రత్యేకించి మాట్లాడుతూ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలనీ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, జిల్లా వైద్యాధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అశ్రద్ధ వహించరాదు



రేపల్లె. మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అశ్రద్ధ వహించరాదని వైష్ణవి నర్సింగ్ హోమ్ చైర్మన్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఏ.వి సుబ్బారావు సూచించారు. శనివారం అగ్ని ప్రమాదం వల్ల జరిగే నష్టాలపై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో స్థానిక వైష్ణవి నర్సింగ్ హోమ్ సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ ఏ .వి సుబ్బారావు మాట్లాడుతూ వేసవి సమయంలో అధిక శాతం అగ్నిప్రమాదం జరగడానికి అవకాశాలు ఉన్నాయని గ్రామీణ ప్రాంతాలలో నేటికీ కట్టెల పొయ్యిలు వాడకం జరుగుతుంది కనుక వంట అయిన తర్వాత కట్టెలపై నీరు ఇసుక వేసి మంటలను ఆర్పేయాలన్నారు. ఆ విధంగా చేయడం ద్వారా అగ్ని ప్రమాదాలను అరికట్టవచ్చని డాక్టర్ తెలిపారు. అగ్నిమాపక శాఖ అధికారి వై సాంబశివరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటుజరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా ఆరోవ రోజుకు చేరింధని తెలిపారు. అనంతరం ప్రధాన రహదారులు వద్ద కరపత్రములు పంపిణీ చేస్తూ అగ్నిమాపక సిబ్బంది నీటితో అగ్ని ప్రమాదాలను నివారించే చర్యలు పై అవగాహన కల్పిస్తూ డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ హోమ్ సిబ్బంది జూనియర్ డాక్టర్లు, నర్సులు, వర్కర్లు, అగ్నిమాపక సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏడో పౌష్టికాహారా పక్షోత్సవ వేడుకలు





రేపల్లె, మేజర్‌న్యూస్: చిన్నపిల్లలకు తల్లి పాలు శ్రేయస్కరమని ఆ విధంగా మహిళలలో చైతన్యం తీసుకురావాలని రెవిన్యూ డివిజనల్ అధికారిని రామలక్ష్మి సూచించారు. శనివారం రేపల్లె ప్రాజెక్ట్ పరిధిలోని, గర్భవతులుకు శ్రీమంతములు, పిల్లలకు అన్నప్రసన్న కార్యాలయ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమము చిన్న పిల్లలకు తల్లి పాలు ఇచిన వెంటనే నిద్రపుచుటకు అనువుగా ఉండేందుకు ఉయలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బాల్యవివాహాలు, మూడనమ్మకాలు పై మరింత అవగహన పెంపొందించుటకు కృషి చేయాలని కోరారు. పౌష్టికాహారా పక్షోత్సవం లో భాగంగా పిల్లలకు అందించవలసిన పౌష్టికాహారం దాని యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు.అనంతరం కుపోషణ దిష్టి బొమ్మను తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్, ఆర్డిఓ రామ లక్ష్మి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రంలో ఎక్షిబిషన్ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన వంటకాల తయారీ విధానం రాగిపిండితో వివిధ రకాల వంటల తయారీ వాటిలోని పోషకాలు గురుంచి ఎక్షిబిషన్ వివరించటం కార్యాలయం నందు అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించినారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, సిడిపిఓ ఎం సుచిత్ర, మంజుల, నాంచారమ్మ,రజని, వెంకటరత్నం,శివ జ్యోతి, నాగలక్ష్మి,సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్త లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు మంచి పర్యావరణం అందించాలి: సీతారత్నం



బాపట్ల, మేజర్‌న్యూస్: భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని కలెక్టరేట్ ఏవో సీతారత్నం తెలిపారు. కలెక్టరేట్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మన చుట్టూ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పేరుతో పరిశుభ్రత కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వ్యర్ధాలు, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆమె చెప్పారు. కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో కలెక్టరేట్ లోని ఉద్యోగులు పాల్గొని వ్యర్ధాలను తొలగించారు. పిచ్చి మొక్కలను పెరికివేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు షేక్ షఫీ, సతీష్, సంధ్యశ్రీ, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల ఉద్యోగులంతా పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: సుహాసిని



బాపట్ల, మేజర్‌న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కె సుభాషిణి తెలిపారు. స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం పదిలమని చెప్పారు. కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రజలలో బాధ్యతను పెంచడానికి స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపడుతుందన్నారు. సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, ఇందిరా, శివ, అంజమ్మ సుబ్బారావు దేవ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లు, పోలీస్ కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. స్టేషన్లు/కార్యాలయాలను శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను, పచ్చికను పెరికించి పరిశుభ్రం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభించి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఏఆర్ డీఎస్పీ విజయ సారధి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీసు అధికారులు ఏఆర్ సిబ్బంది అందరు కలిసి పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను, ఎస్పీ క్యాంప్ కార్యాలయాన్ని వాటి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, భావితరాలకు మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఆర్ డిఎస్పి తెలిపారు.

# నాణ్యతా ప్రమాణాలు పెంచి ఉత్తమ బోధన చేస్తాం



మార్కాపురం, మేజర్‌న్యూస్: నాణ్యత ప్రమాణాలు ఇంకా మెరుగుపరచి ఉత్తమ బోధన ద్వారా మా విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని జార్జి కళాశాల సాంకేతిక సలహాదారు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కాపురం లోని డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పశ్చిమ ప్రకాశం లో ఏర్పడిన మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాలగా జార్జి కళాశాలకు గుర్తింపు ఉంటే ఇప్పుడు అటానమస్ పొందిన మొదటి కళాశాల కూడా మాదే కావటం ఎంతో సంతోషం గా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర విద్య శాఖ పరిధిలోని యుజిసి జార్జి కళాశాలకు 10 సంవత్సరాల (2025-26 నుంచి 2034-35 వరకు)అటానమస్ స్టేటస్ స్వయం ప్రతిపత్తిని ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే కళాశాలకు జేఎన్టీయూ కాకినాడ శాశ్వత అనుబంధం పర్మినెంట్ అఫిలియేషన్ మరియు ఉన్నత ప్రమాణాలకు పర్యవేక్షించే కేంద్ర ప్రభుత్వ సంస్థ నాక్ (నాక్) ఏ గ్రేడును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు అటానమస్ (స్వయం ప్రతిపత్తి) కల్పించడం ద్వారా కళాశాల సిలబస్ తయారు చేసుకోవడం, నూతన కోర్సులను పెట్టుకోవడానికి ,విద్య సంవత్సరపు క్యాలెండర్ ను స్వతంత్రంగా చేసుకోవటానికి మరి యు పరీక్షలు నిర్వహణ, మూల్యాం కనము ,రిజల్ట్ డిక్లేర్ చేయడానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని తద్వారా విద్యార్థులకు నైపుణ్యత ఉద్యోగ అవకాశాలు పెంచడానికి నూతన వరవడికి శ్రీకారం చుట్టడా నికి సహకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య ఐ క్వి ఎ సి- కో ఆర్డనే టర్ డాక్టర్ సయ్యద్ కాసిం, వివిధ విభాగాధిపతులు డాక్టర్ సాధు నాయక్, ఆది సత్యనారాయణ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ కే. డానియల్ అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు పాల్ హారీస్ జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రోటరీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులైన పాల్ హారిస్ 157వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రోటరీ కార్యాలయంలో పాల్ హారీస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ, 1905 లో అమెరికాలో అయన నలుగురు సభ్యులతో స్థాపించిన రోటరీ విశ్వ వ్యాప్తంగా 200 దేశాల్లో విస్తరించి ఎన్నో సేవకార్యక్రమాలు చేస్తున్నదని, ప్రత్యేకించి పోలియో నిర్మూలనలో ప్రముఖ పాత్ర పోషించినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీ కృష్ణ, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, మన్నం త్రిమూర్తులు, తాళ్లూరి బాబురావు, గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

## స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కర్లపాలెం, మేజర్ న్యూస్.స్వచ్ఛత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం పంచాయతీ వద్ద స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పాత ఎలక్ట్రానిక్ వస్తువులు,కంప్యూటర్ లు,కరెంట్ వైర్లు,ఫ్యాన్లను స్వీకరించారు.పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీ, సచివాలయ సిబ్బంది తో మండల పరిషత్ వరకు ర్యాలీ నిర్వహించారు.మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సుందరమ్మ, ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాత ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యుత్ వైర్లు ,బల్బులు ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా ఇంటింటా సేకరించి సంపద సృష్టి కేంద్రంకు తరలించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ మనోరంజని, ఏ పి ఎం శ్రీనివాసులు రెడ్డి,సర్పంచ్ నక్కా లలిత కుమారి,కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర భాగస్వాములై శుభ్రత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వచ్ఛఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం, పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు గ్రామాల్లో తమ ఇంటి పరిసరాలలో రహదారుల వెంబడి మురుగునీరు గుంతలు పిచ్చిమొక్కలు చెత్తాచెదారం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి బాధ్యతగా భావించాలని తెలిపి సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాథరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్ర మంలో భాగంగా మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీని వాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, ఎస్సై కే. తిరుపతిరావు, ఈవోపీఆర్డి రవిశంకర్, ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వర్ణాంధ్ర 2047సం సంకల్పం లో భాగంగా స్వచ్ఛంద కర్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం రోజు జరుపుకు ంటున్న మన్నారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒకో థీమ్ ను ఎంచు కొని నిర్వహించాలన్నారు. ఈసారి ఈ వ్యర్థాల సేకరణ వాటిని సురక్షిత పద్ధతులలో రీసైకిల్ చేయడం థీమ్‌ను ఎంచుకున్నట్లు ఆయన తెలి యజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి మండల పరిషత్ కార్యాలయం ఎదుట మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మ, ఎంఈఓ శేషగో పాలం, కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, అధికారులు, డ్వాక్రా మహిళలు, ఆశ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు సరఫరా: విద్యుత్తు ఎస్ఈ



అద్దంకి, మేజర్‌న్యూస్: వేసవిరోజుల్లోనూ వ్యవసాయానికి తొమ్మిదిగంటల పాటు పగటి వేళల్లోనే నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు విద్యుత్తు ఎస్ఈ ఎం.ఆంజనేయులు తెలిపారు. అద్దంకి విద్యుత్తు కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం అద్దంకి, మార్టూరు సబ్ డివిజన్ల పరిధిలోని అధికా రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ఏడాది అక్టోబరు నుంచి బాపట్ల, చీరాల, అద్దంకి డివిజన్లను బాపట్ల సర్కిల్ గా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ఈఏడాది కొత్తగా 744 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చామని, చలానా తీసిన మరో రెండు వేల కనెక్షన్లు త్వరలో పూర్తి చేస్తామన్నారు. రెవిన్యూ పరంగా ప్రైవేటు విద్యుత్తు బిల్లుల వసూలులో నూరుశాతం ఫలితాలు వచ్చాయన్నారు. ప్రభుత్వ సర్వీసుల ద్వారా రూ.2.67 కోట్ల బకాయిలు రావాల్సి ఉందన్నారు. అన్ని శాఖల అధికారులకు తాకీదులు ఇచ్చినట్లు చెప్పారు. ఎక్కువ భాగం గ్రామ పంచాయతీలు, మంచి నీటి పథకాల నుంచి వసూలు కావాల్సి ఉంద న్నారు. ప్రతి విద్యుత్తు కనెక్షన్ కు యజమాని ఆధార్ తో అనుసంధానం చేస్తున్నామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ఎస్సీ/ఎస్టీలకు ఉచితంగా, మిగిలిన కులాలకు రాయితీపై అందిస్తున్నామన్నారు. బీసీలకు అందించే రాయితీ రెండు కిలోవాట్లకు ప్రస్తుతం ఇస్తున్న 60 వేల సబ్సిడీకి మరో 20 వేలు అదనంగా పెంచుతున్నట్లు వెల్లడించారు. అదనపు లోడు ధరావత్తు 50 శాతం జూన్ నెలాఖరు లోపు చెల్లించుకోవాలని సూచించారు. ఇప్పటికే వేసవి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఈఈ నల్లూరి మస్తాన్ రావు, అద్దంకి, మార్టూరు డీఈఈలు దామోదరం, సురేంద్రబాబు, ఏవో శ్రీనివాస్,డివిజన్ పరిధిలోని ఏ ఈ లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం ప్రజా రవాణా శాఖ ఆధ్వర్యంలో కనిగిరి ఆర్టీసీ డిపోలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో గ్యారేజ్‌లో ఉన్న ఈ వేస్ట్‌ను సేకరించి డిపో ఆవరణంలోనూ గ్యారేజీలో పరిసరాలను పరిశుభ్రపరిచారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెల 3వ శనివారం రోజు కనిగిరి డిపోలో జరుపుకుంటున్నామని డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం పేర్కొన్నారు.అనంతరం డిపోలో ఉన్న డ్రైవర్స్, కండక్టర్లు, సిబ్బంది, విద్యార్థులు, ప్రయాణికుల చేత డిపో మేనేజర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## రైతులకు వ్యవసాయంపై సూచనలు




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాల ఆచార్యులు తమ దత్తత గ్రామం పల్లిబోయిన వారి పాలెం లో మిరప, వంగ తోటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది. మిరపలో కాయకుళ్ళు తెగులుకు హెక్సకనాజోల్ లేదా కాంటాఫ్ మందును లీటర్ నీటికి 2గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలి అని తెలియజేశారు. మిరప సాగులో దిగుబడులను ఎలా పెంచాలి, ఏ రకాల పద్ధతులు ఉపయోగించాలి, ఎరువులు ఎలా వాడాలి, ఇతర అంశాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. తదుపరి వంగతోటను సందర్శించి పలు సూచనలు చేశారు. వంగ తోటలో వైరస్ తెగులు నివారణ ఇప్పుడున్న కాయ దశ లో చేయలేము అని, వంగ పంట వేసేటప్పుడు విత్తనం శుద్ధి చేసుకోవాలి, విత్తనాలను 10 నిముషాలు వేడి నీటిలో నాన బెట్టాలి అని తెలియజేశారు. టెట్రా సైక్లిన్ ద్రావణంలో 30 నిమిషాలు ఉంచిన తర్వాత విత్తుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ఆచార్యులు ప్రశాంత్ కుమార్, విజయ్ కుమార్, అబ్దుల్ సలాం, తుసారా, విజయ ప్రకాష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు కావాలి: ఎంపీడీవో సింగయ్య

అద్దంకి, మేజర్‌న్యూస్: నూరు శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు కావడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. అద్దంకి మండల పరిషత్ కార్యాలయము నందు ఎంపీడీవో బి సింగయ్య అధ్యక్షతన అంగన్వాడి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలతో రివ్యూ మీటింగ్ శనివారం జరిగింది. 2025-26 విద్యా సంవత్సర మునకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల యందు 1 వ తరగతి మరియు 6 వ తరగతిలో విద్యార్థుల నమోదుకు సంబంధించి చర్చించారు. ఈ కార్యక్రమములో బొమ్మనంపాడు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మండల పరిధిలోగల అందరు



అంగన్వాడీ సూపర్ వైజర్లు వారి వారి పరిధిలోగల సెంటర్ల నుండి 5 ఐదు సంవత్సరాలు వయస్సు గల బాల బాలికల వివరములను సేకరించి ఆ వివరములను సంబంధిత పాఠశాల హెచ్ఎం లకు అందజేయవలె నన్నారు. 21,22,23 తేదీలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తల సహకార ముతో ఇంటింటి సర్వే నిర్వహించి ఆ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అవునట్లు గా చూడవలెన న్నారు. అలాగే 5 వ తరగతి పూర్తి చేసిన బాలబాలికలందరినీ 21 వ తేదీన వారి సంబంధిత హై స్కూల్ నందు 6 వ తరగతిలో చేర్పుటకు బాధ్యత వహించవలెనని తెలియజే శారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నమోదు కార్యక్రమము చాల ప్రాముఖ్యము గల అంశమనియు దీనిని పూర్తిచేయుటకు రోజువారీగా రివ్యూ చేపడతామని అన్నారు. ప్రతి సి ఆర్ పి తన పరిధిలోగల పాఠశాలల్లో అందరూ ప్రధానోపాధ్యాయులు ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థుల వివరములను కలిగి ఉన్నది, లేనిది తనిఖీ చేసి తనకి రిపోర్ట్ చేయవలసి ందిగా చెప్పారు. రోజువారీ పాఠశా లల వారీగా నమోదు వివరములను రిపోర్ట్ చేయవలెనని నూరుశాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో నమోదు అవుటకు అందరు సమిష్టిగా కృషి చేయవలెనని తెలియజేశారు. సిడిపిఓ మాట్లాడుతూ అందరూ సూపర్‌వైజర్లు ఐదు సంవత్సరాలు నిండిన వయస్సు గల బాల బాలికల వివర ములను ప్రధానో పాధ్యాయు లకు అందజేయవలెనని, తగిన సహాయ సహకారములను అందించవలెనని తెలియజేశారు.

# చంద్రబాబు పాలనలో దళితుల సంక్షేమం సాధ్యం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దళితులందరికి సమాన ప్రయోజనాలు అందేలా నిజమైన సామాజిక న్యాయం చంద్రబాబుతో జరిగిందని, అదేవిధంగా నియోజకవర్గం లోని దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందిస్తూ దళితులకు రెండు కళ్ళు మాదిరి చంద్రబాబు, గొట్టిపాటి లక్ష్మి పనిచేస్తున్నారని ఎస్సి సెల్ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాతపూడి తెల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా తెల్లయ్య మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోద ముద్ర వేసి ఎస్సిల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి వరగని పౌల్, మున్నంగి మురళీ, మండల ఎస్సి సెల్ నాయకులు పాల్గొన్నారు.





## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మండలం నల్లమోతువారి పాలెం గ్రామంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు ఆదేశాలతో కార్యదర్శి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. చేయి చేయి కలిపి గ్రామాన్ని స్వచ్ఛత గ్రామంగా నిర్మిద్దాం అంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి ,పంచాయతీ వద్ద ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ పార్టీ గ్రామ అధ్యక్షులు మునిపల్లె చిన్నా, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు గరిగంటి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జిఓ 117కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు సరికావు





దర్శి, మేజర్‌న్యూస్: వై.సి.పి ప్రభుత్వం హయాంలో జి.ఓ 117 వల్ల విద్యా వ్యవస్థ కునారిల్లి పోయిందని, లక్షల మంది విద్యార్థులు పాఠశాలలకి దూరం అయ్యారు. అదే విధానాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జిఓను రద్దు చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తరువాత 117కి ప్రత్యామ్నాయ మార్గాలను తీసుకు వస్తున్నామని ప్రభుత్వం చెప్తుందని, ఈ విధానం ఏమాత్రం విద్యావ్యవస్థకు మేలు చేయదని యు.టి.ఎఫ్ వక్తాన ప్రభుత్వాన్ని కోరుతున్నామని నాయకులు తెలిపారు. ఈ విద్యావ్యవస్థను నిజంగా బాగు చేయాలి అనే భావన ప్రభుత్వానికి వున్నట్లయితే మోడల్ ప్రైమరీ వ్యవస్థను గతంలో తీసుకు వచ్చారు అదే ప్రతిపదికన పునరుద్ధరించడం మంచి ఆలోచన కానీ ఫౌండేషన్ స్కూల్స్ ఏర్పాటు చేయడం ,బేసిక్ ప్రైమరీ ల సంఖ్య తగ్గించడం విద్యావ్యవస్థకు మంచిది కాదు గత ప్రభుత్వం 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో కలిపి , విద్యను దూరం చేస్తే ఇప్పుడు 1500 పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతులు ఏర్పాటు చేస్తాము అని చెప్పడం ఎంత వరకు సమర్థనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె శ్రీనివాసరావు ,ప్రధాన కార్యదర్శి పి.ఖాసిం. గౌరవ అధ్యక్షులు ఎం. యల మందారెడ్డి ,కోశాధికారి ,కె. రామారావు ,సహాధ్యక్షు లు అట్లూరి రామారావు ,సీనియర్ నాయకులు రామిరెడ్డి ,కార్యదర్శులు కె. విజయ్ భాస్కర్ , ఎం. తిరుపతి రెడ్డి ,ఎం. రమణారెడ్డి ,వెంకటేశ్వర్లు ,రోశయ్య ,వెంకటేశ్వర్లు ,పిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# 21న సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 21 తేదీ కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోలార్, భారత్ పెట్రోలియం పరిశ్రమల కొరకు భూసేకరణ చేస్తున్న ప్రభుత్వ చర్యలకు నిరసనగా కరేడు గ్రామ ప్రజలు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు అండగా ప్రజాస్వా మ్యవాదులు, విద్యార్థి యువజన సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుకోవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని లేని పక్షంలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారంను క్రమం తప్పకుండా తీసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం ఎస్టీ కాలనిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ లో భాగంగా గర్భిణీలకు పౌష్టికాహారంను యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ,జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లె చిన్న,గరిగంటి శ్రీనివాసరావు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త చేవూరి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# సాంబ వారి వివాహ వేడుకలో కోన



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం 16వ వార్డు శృంగారపురం బీమావారిపాలెం వైఎస్ఆర్సిపి వార్డ్ ఇన్చార్జ్ సాంబ చెన్నకేశవులు కుమారుడు డాక్టర్ బాల వెంకట మణికంఠన్ గుంటూరు వాస్తవ్యులు కత్తుల రాము పుత్రిక డాక్టర్ స్వప్నిక వివాహం 18. 4.2025 శ్రీ సువర్చల సమేత ప్రసన్న ఆంజనేయ స్వామి వారి కళ్యాణ మండపం ఆరు అగ్రహారం నల్లచెరువు గుంటూరులో ఘనంగా నిర్వహించారు. బాపట్ల పట్టణం కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీలో శ్రీ అన్నం సతీష్ ప్రభాకర్ రావు కాపు కళ్యాణ మండపంలో శనివారం రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త కోన రఘుపతి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం విందు స్వీకరించారు. వివాహ వేడుకలో కోన వెంట ఇనుపగొళ్ళ రంగారావు, జోగి రాజా, సుధీర్ రెడ్డి, సమ్మెట వెంకటేశ్వర్ రెడ్డి, బాబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఈ-వ్యర్థాలపై అవగాహన





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ప్రధాన రహదారి వెంట అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఫారెస్ట్ సిబ్బంది శనివారం నాడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైక్లింగ్ చేసే దానిపై అవగాహన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అల్లినగరం ఎఫ్‌బిఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడానికి ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేయటం వాటిని రీసైకిలింగ్ చేయడానికి ఎస్‌హెచ్‌జి సభ్యుల ద్వారా ప్రణాళికను తయారుచేస్తుంది,కావున ప్రజలందరూ కూడా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించటం, వాటి నుండి వచ్చే హానికర రసాయన నుంచి దూరంగా ఉండటం, అలాగే పర్యావరణాన్ని పరిరక్షించడంలో అందరూ ప్రజలు సహకరించాలని తెలియజేశారు. ప్రభుత్వం 2047 స్వర్ణ ఆంధ్ర సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణలో రెడ్యూస్ రియూస్ రీసైక్లింగ్ అనేది ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్ల ముఖ్య ఉద్దేశమని, కావున స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అధికా రులు ప్రజాప్రతినిధులు యువత విద్యార్థులు అన్ని రకాల వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో గుంతపల్లి ఎఫ్బిఓ శ్రీనివాసులు, బేస్ క్యాంపు సిబ్బంది బాల రంగయ్య, నారాయణమూర్తి, నాగరాజు, రమణయ్య, సురేష్, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఐసిఎస్ఐ సదస్సులో అతిథిగా ఎంపీ





బాపట్ల మేజర్‌న్యూస్: ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీస్ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ పరిపాలన అట్టడుగు స్థాయిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహిం చడంపై హెూటల్ ది పార్క్, న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న సదస్సుకు ముఖ్యఅతిథిగా బాపట్ల పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. వారితో పాటు సి ఎస్ ధనుంజయ శుక్ల, సిఎస్ మనిషి గుప్తా, డాక్టర్ సానిబ్ పతోష్ ఐసిఎస్ఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గౌతు లచ్చన్నకు నివాళులర్పించిన మేధా శీను



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రముఖ బీసీ నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు పట్టణంలోని చీలు రోడ్డు లో ఉన్న గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి గౌతు లచ్చన్న ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ వాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు, కాండ్రు శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత అభ్యుదయమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు



దర్శి, మేజర్‌న్యూస్: దళితులు అభ్యున్నతే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి ఎస్సి సెల్ నాయకులు అన్నారు. దర్శిలోని గొట్టి పాటి లక్ష్మి నివాసం వద్ద నియోజక వర్గంలోని టిడిపి ఎస్సి నాయకులు, యువత ఎస్సీ వర్గీకరణకు సంబం ధించి ఆర్డినెన్స్ జారీచేసిన కూటమి ప్రభుత్వానికి, దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మందకృష్ణ మాదిగ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఎస్సి నాయకులు మాట్లాడు తూ ఇచ్చిన మాటకు కట్టుబడిన 30 ఏళ్ళ ఎస్సీ వర్గీకరణ స్వప్నాన్ని సాకారంను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేశారు అన్నారు. ఎస్సీ వర్గీకరణతో విద్య, ఉద్యోగ సమా న అవకాశాలకు మార్గం సుగమమైం దని, చంద్రబాబు చిత్తశుద్ధితో నే వర్గీకరణ సాధ్యమైంది అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా దళితు లందరికీ సమాన ప్రయోజ నాలు అందేలా నిజమైన సామాజిక న్యాయం జరిగిందని, దళితాభ్యుద యమే లక్ష్యంగా అందరికీ అవకా శాలు, అందరికీ సమాన అవకాశాలు ప్రాతిపదికన చేసిన ఎస్సీ వర్గీకరణ ద్వారా సాధ్యం అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చిత్ర పాటలకు పాలాభిషేకం చేసి, ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి తాతపూడి తెల్లయ్య, ఒంగోలు టిడిపి పార్లమెంట్ కార్యనిర్వాహణ కార్యదర్శి వరగని పౌలు, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు రావినూతల పరిశుద్ధ రావు, తాళ్లూరు మండల ఎస్సి నాయకులు సుబ్బారావు, ఏఫ్రిమ్ రాజు, కురిచేడు మండల నాయకులు సువయ్య, దొనకొండ మండల నాయ కులు చెన్నయ్య, ఫణిందర్, బూషణం, కాంతారావు, దర్శి మండల నాయ కులు అనిల్, నియోజకవర్గంలోని ఎస్సి సోదరులు పాల్గొన్నారు.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ద్వితీయ తృతీయ సంవత్సర విద్యార్థులకు "ఎమర్జింగ్ టెక్ ట్రెండ్ షే షేప్పింగ్ ద ఫ్యూచర్" అను అంశంపై కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా మిస్టర్ పి కళ్యాణ్ వ్యవహరించారు. ఈయన సిరాటెక్ ఇండియా హెడ్గా బాధ్యత నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ నూతన సాంకేతికతలైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఐఓటి, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీలు నిత్యజీవితంలో ఎలా ఉపయోగిస్తున్నాము మరియు వాటి అనువర్తనాలు, పరిమితులు గురించి వివరించారు. అదేవిధంగా ఉద్యోగ సాధనలో ఈ సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి ,డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూప అక్కెన్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ మరియు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ ఆర్ అండ్ డి డి.అనిల్ కుమార్, డీన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ డాక్టర్ జి.గణేష్ నాయుడు,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్ గిరిబాబు, వివిధ విభాగాధిపతులు, కోఆర్డినేటర్ డి.జనార్ధన్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## స్వచ్ఛాంధ్రలో అందరూ భాగస్వామం కావాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: మానవాళి, పర్యావరణంకు తీవ్ర హాని చేసే ఈ వేస్ట్ నిర్వహణ పట్ల సిబ్బంది ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రలో ప్రవేశ పెట్టడం మంచి పరిణామం అని ఇంఛార్జి డా.బాలాజీ నాయక్, అడ్మినిస్ట్రేటర్ కే అద్దయ్య అన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల ఈ వేస్ట్ నిర్వహణ కార్యక్రమం, అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాల్లో ఉన్న ఈ వేస్ట్‌ను సేకరించారు. ఎలక్ట్రానిక్ పరికరాలలో వుండే మెటల్స్ కారణంగా అనేక నష్టాలు వున్నాయని, ఇంటిలోనూ, కార్యాలయాల్లోనూ వాడి పడేసిన ఎలక్ట్రానిక్ సంబంధిత వస్తువులని నిబంధనల ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఎస్‌పిడిటి డా.ప్రభాకర్, డెప్యూటీ ఆర్‌యంఒ డా.చెంచయ్య, హెచ్‌ఓడిలు డా.కళ్యాణి, డా.సాగర్, డా.శ్రీదేవి ప్రియ, నర్సింగ్ ఎస్‌పిడిటి ధనలక్ష్మి, శరత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటు వంటి వ్యాధులు ప్రభావం అని ఎంపీడీవో ఎవి రమణమూర్తి పేర్కొన్నారు. మూడవ శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ అనే కార్యక్రమం మండల పరిధిలోని వావిలేటి పాడు గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఎంపీడీవో ఎవి రమణ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తాగే నీరు ఎటువంటి కలుషితం లేకుండా తాగితే ఎటువంటి వ్యాధులు కూడా రావు అన్నారు. ఆరోగ్యం బాగుంటే గ్రామాలు కూడా బాగు ంటాయని అప్పుడే ఆ గ్రామాలు అభివృద్ధికి ముందు అడుగులో ఉంటా యన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సమస్యను పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు.

## క్విస్, నెక్టార్ మధ్య డెవలప్‌మెంట్‌పై ఎంవోయూ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో ని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, మేఘాల య షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ సెంటర్ ఫర్ టెక్నాలజీ అండ్ రీచ్ (నెక్టార్) మధ్య డ్రోన్ ప్రాజెక్ట్ డవలప్ మెంట్ పై ఎంవోయూ జరిగినట్లు విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి తెలియజేశారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, కళాశాలలో డ్రోన్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, డ్రోన్ ప్రాడెక్ట్ డెవలప్ మెంట్ సెంటర్ పెట్టేందుకు నెక్టార్ సహకారం అందించును న్నట్లు చెప్పారు. ఈ మేరకు రెండు సంస్థలు పరస్పరం ఒప్పంద పత్రాలు మార్చుకున్నాయి. ఎంవోయూ సందర్భంగా మాట్లాడిన విద్యా సంస్థల ఛైర్మన్ సూర్య కల్యాణ్ చక్రవర్తి రాను న్న రోజుల్లో డ్రోన్ టెక్నాలజీ ఇంకా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అందుకోసమే క్విస్ కళాశాలలో డ్రోన్ డవలప్ మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వివిధ సెంట ర్లను వెతుకున్న తరుణంలో నెక్టార్ గురించి తెలిసిందని చెప్పా రు. అలా నెక్టార్‌తో ఇప్పుడు ఒప్పందం కుదిరిం దని అన్నారు. ఈ కార్యక్రమ ంలో క్విస్ కళా శాల డీఏవస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్, డీఏవస్ఆర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ ప్లానింగ్ డాక్టర్ చల్లారామ్, డీన్ డాక్టర్ సత్య మెహర్, డైరెక్టర్లు, డీన్‌లు, హెచ్‌వోడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెడ్డిపాలెంలో పోషణ పక్వాడ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రం శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం చేపట్టారు గర్భిణీ స్త్రీలకు బాలింతలతో మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారంకున్న ఆహారం పిల్లలకి అందిస్తున్నారని బాలింతలకు గర్భిణీ స్త్రీలకు బాలామృతం గురించి వివరించడం జరిగిందన్నారు. కిషోర్ బాలికలు యుక్త వయసులో వచ్చే శరీరంలో మార్పుల గురించి తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ప్రతి నెల పిల్లల బరువులను అంగన్వాడి కేంద్రాలను తప్పనిసరిగా తీసుకున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. పిల్లలను అంగన్వాడి కేంద్రంకు పంపించే విధంగా శ్రీకారం చుట్టాలని బాలింతలకు అవగాహన కనిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి, నాగరత్నం, జ్యోతి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయం



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు అన్నారు. పెద్దారవీడు మండలం బి.చెర్వోపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఇమ్మడిశెట్టి సాంబశివరావు పదవి విరమణ కార్యక్రమం శనివారం కళాశాలలో ప్రధానోపాధ్యాయులు రత్న శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. సాంబశివరావు లావణ్య దంపతులను అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సాంబశివరావు అందించిన సేవలను కొనియా డారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపా ధ్యాయులు రత్న శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకుందని చెప్పారు. అనంతరం గ్రామ సర్పంచ్ శ్రీనివా సరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దిశ నిర్దేశం చేయడంలో కీలకంగా ఉపాధ్యాయుడు ఉంటుందన్నారు. పదవి విరమణ పొందిన ప్పటికీ వ్యక్తిగతంగా సాంబశివరావు తన అనుభవాలను గురుకులానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యాసేవ అంటే చిత్త చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100 శాతం విజయం సాధించాలని సభలో ఆయన కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, శ్రీరాములు, స్వప్న, పిడి దేవి భాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడ్ని తల్లిదండ్రులకు అప్పగింత



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో తప్పిపోయి తిరుగుతుంటే ఆ బాలుడిని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. తల్లిదండ్రులు పేరు గాని వివరాలను పోలీస్‌లకు చెప్పలేక పోయాడు. ఎస్ఐ యం.మురళీ ఆ బాలుడిని ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, తమ సిబ్బందితో ఆ బాలుడి వివరాలు కోసం విచారణ చేయించారు. కురిచేడు రోడ్డు లోనివాసం ఉంటున్న రెబ్బ మధు కుమారుడైనా కౌశిక్‌గా గుర్తించారు. తల్లిదండ్రులకు కౌశిక్‌ను పోలీసులు అప్పగిం చారు. ఎస్ఐ మురళీ, ఎ.ఎస్.ఐ రాంబాబు, సిబ్బందికి బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియచేశారు.

## 27న 'కవనవిజయం' సాహిత్య రూపకం ప్రదర్శన

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని చీరాల కళాంజలి వారి ఆధ్వర్యంలో జాతీయ నాటకోత్సవాల ప్రదర్శనలు ఏర్పాటులో భాగంగా కల్పనాకర్త కే.శే.డా.నాగభైరవ కోటేశ్వరరావు విరచిత "కవనవిజయం" సాహిత్య రూపకం 525వ ప్రదర్శన ఈనెల 27 వతేదీన సాయంత్రం 7 గంటలకు చీరాలలోని కె.జి.యం హైస్కూల్ ఆవరణలో, వాసుదేవ విలాస్ సెంటర్ నందు జరుగుతోందని నిర్వాహకులు నరసం గౌరవాధ్యక్షు రాలు శ్రీమతి తేళ్ళ అరుణ, బత్తుల బ్రహ్మారెడ్డిలు ఒక ప్రకటనలో తెలియజేశారు.డా.నాగభైరవ ఆదినారా యణ నేతృత్వంలో జరిగే ఈ ప్రదర్శనలో ప్రయోక్త గా కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, ప్రబంధకవిగా సిహెచ్ ఏడుకొండలు, భావకవిగా నట్టే ప్రసాద్, విప్లవకవిగా ఈదుమూడి ఆంజనేయులు, సినీకవిగా కనుకుర్తి శ్రీనివాసరావు, తదితరులు పాత్రధారులుగా ఉంటారని తెలిపారు.

## ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలి

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: ఆదివారం మన తెలుగు రాష్ట్రాల డైనమిక్ లీడర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా పెద్దారవీడు మండలంలోని అన్ని గ్రామాలలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరుతున్నాము. అలాగే మండల కేంద్రాలలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఆధినాయకులు చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరుతున్నాను. టీడీపీ మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎర్రం వెంకటరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్‌ను శనివారం స్థానిక విశ్వనాధపురం లోని ఇమాంస క్లినిక్ లో రాష్ట్ర రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి, మాజీ మండల ఆర్ఎంపీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎర్రం వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ ఎంసీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

### ప్రధానోపాధ్యాయులు బొప్ప రాజుసుబ్బారావు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోటతిప్పల కొండారెడ్డిపల్లి గ్రామాల్లోని ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొప్పరాజు సుబ్బారావు ఆధ్వర్యంలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించుతున్నామని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉద్యోగాలు సంపాదించాలని మెరుగైన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు నివారణపై అవగాహన

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మార్కాపురం లోని కంభం రోడ్డు నందు గల ప్రజా వైద్యశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా హాస్పిటల్ నందు జరుగు అగ్ని ప్రమాదాల గురించి వారికి అవగాహన కల్పించి, అవి జరగకుండా ముందు జాగ్రత్త చర్యలను వారికి సూచించడం జరిగింది. ఒకవేళ అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు హాస్పిటల్ నందు ఉన్న వృద్ధులను, పిల్లలను, రోగులను సురక్షిత ప్రదేశానికి ఎలా తీసుకురావాలో అనేక రకాల రెస్కూ మెథడ్స్‌ను హాస్పిటల్ సిబ్బందికి మాక్ డ్రిల్ ద్వారా వారికి చేసి చూపించడం జరిగింది. ఎలక్ట్రికల్ ఫైర్స్ జరగకుండా ఏజాగ్రత్త చర్యలు పాటించాలో వారికి తెలియజేయడం జరిగింది. ఫైర్ ఎక్సటింగుషర్స్‌నీ ఏవిధంగా వాడాలో వారికి చూపించడం జరిగింది. తదుపరి వారికి పాంప్లెట్స్‌ను పంచడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ప్రజా వైద్యశాల డాక్టర్ లక్ష్మీ రెడ్డి, హాస్పిటల్స్ సిబ్బంది, మార్కాపురం అగ్నిమాపక అధికారి రేగలగడ్డ రామకృష్ణ, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.





## రామాపురంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమం

### పాల్గొన్న కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే మాలకొండయ్య

బాపట్ల జిల్లా చీరాల, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి పిలుపునిచ్చారు. వేటపాలెం మండలం రామాపురం బీచ్ వద్ద జిల్లా యంత్రంగం, ప్రజా ప్రతినిధులు కలసి బీచ్ క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి, స్పెషలాఫీసర్ కృతికా కృష్ణలతో కలసి ఎమ్మెల్యే మాలకొండయ్య చీపురు పట్టి బీచ్ వద్ద చెత్తాచెదారాలను తొలగించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విప్లవాత్మకమైన విధానాలను ప్రజలు చైతన్యంతో అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ తోనే మెరుగైన సమాజాన్ని సాధించగలమనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, మెప్మా సీఎంఎం చినకొండయ్య, జంగిలి రాముడు, సత్యానందం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల శ్రీశ్రీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి.మురళీమోహన్ అధ్యక్షతన శనివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపట్టపుపాలెం జడ్.పి.హెచ్.ఎస సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు సుదర్శి భాస్కరరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు, సమాజం, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ పాత్రల గురించి తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అడ్వైజర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉపాధ్యాయు లకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలి పారు.పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులను స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ తాడితోటి సురేష్, ఉపాధ్యాయులు మురళి కృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నీటి తొట్ల పనులను ఎంపిడిఓ పరిశీలన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాతిరెడ్డి పల్లె గ్రామంలో ఉపాధి హామీ ద్వారా మంజూరైన నీటితోట్ల పనులను శనివారం స్థానిక ఎంపీడీవో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కాంట్రాక్టర్‌ను, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్‌తో పని వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం ఏం లేకుండా, నాణ్యతల్లో ఎటువంటి లోటు లేకుండా జాగ్రత్తగా పనులు చేయాలని సూచించడం జరిగింది. అనంతరం గ్రామంలోని సబ్ సెంటర్ ను మరియు అంగన్వాడి పాఠశాలను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, అక్కడి రికార్డు పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడి పాఠశాలలో బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పాఠశాల, అంగన్వాడీ సిబ్బంది, హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

### సేకరించిన 50 కేజీల చెత్తను ఆర్ఆర్ఆర్ తరలింపు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. స్వచ్ఛంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం నందు గల అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుండి మరియు షాపుల నుండి 50 కేజీల ఈ వేస్ట్ సేకరించడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు మరియు షాపుల నుండి సేకరించిన 50 కేజీల ఈ వేస్ట్ ను ఒంగోలు నందు గల %===% సెంటర్ కి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, టిడిపి సీనియర్ నాయకులు మన్న ప్రసాదు, యడ్లపల్లి రామబ్రహ్మం, గొల్లపూడి సుబ్బారావు, కౌన్సిలర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారుల స్వచ్ఛాంధ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం రాష్ట్ర ప్రభుత్వం అదేశాలమేరకు మండలంలోని అటవీప్రాంతమైన తుంగూడు, దేవకీమర్రి గ్రామాల్లో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అటవీ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రహదారుల వెంబడి వ్యర్థపదార్థాలు చెత్తాచెదారం పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా పాల్గొన్న తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి స్థానికులతో మాట్లాడుతూ గ్రామాల్లో వ్యర్థపదార్థాలు గ్రామానికి సమీపంలో దూరంగా వేయాలని ఎటువంటి చెత్తాచెదారం మురుగునీరు నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యంగా ప్రతిఒక్కరు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అనంతరం ఆటవీ సిబ్బంది, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, అటవీ సిబ్బంది వెంకటేశ్వర్లు, భారతి, కేశవులు, సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

## ముస్తాబైన క్లాక్ టవర్ సెంటర్



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెంటర్‌లు పసుపుమయం అయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో జరగనున్నాయి. దీనితో తెలుగు తమ్ముళ్లు సంతోషానికి అవధులు లేవు. గడియార స్థంభం సెంటర్‌లో పసుపు సైనికులు పసుపు పచ్చ తోరణాలతో అలంకరణ చేశారు. అదేవిదంగా టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలు వద్ద ప్రత్యేకంగా అలకరించారు. ఆదివారం చంద్రబాబు జన్మదిన సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి ఎన్.టి.ఆర్, శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తారు. అనంతరం కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొంటారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి యంత్రాంగం కృషి చేయాలి

### అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి – సమీక్షా సమావేశంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ సురేష్‌కుమార్






ఒంగోలు,మేజర్‌న్యూస్: ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు వేగవంతం చేయాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీ, జిల్లాకు స్పెషల్ ఆఫీసర్ ఎస్. సురేష్ కుమార్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ఈ దిశగా సమర్ధంగా అమలు చేసేలా దృష్టి సారించాలని చెప్పారు. శనివారం జిల్లాకు వచ్చిన ఆయన అన్ని శాఖల ఉన్నతాధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం తనను ప్రత్యేక అధికారిగా నియమించి నందున ప్రతి నెలా ఒకటో తేదీ మూడో శనివారం జిల్లాకు వస్తానన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన ప్రత్యేకనిర్ణయాలు ఏమైనా వుంటే కలెక్టరు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పథకాల ప్రయోజనాలు అందుతున్న తీరుపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. గ్రీవెన్స్, ధాన్యం సేకరణం, దీపం, అన్న క్యాంటీన్, రెవెన్యూ సదస్సులు, విద్య, వైద్యం, సంక్షేమం, పౌర సరఫరాలు, వ్యవసాయం, ఉద్యానవనం, పసుసంవర్ధక, మత్స్య, గనులు, పరిశ్రమలు, రహదారులు, భవనాలు, పారిశుధ్యము–తాగునీరు, పిఎం సూర్య ఘర్, డ్వామా, హౌసింగ్, టిఐడిసివో, ప్రధాన మంత్రి మత్స్య సంపదయోజన, తదితర అంశాలపై ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సమావేశం లో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, సిపివో వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముందుగా బంగారు బాల్యం కార్యక్రమానికి సంబంధించి ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్‌ను సురేష్ కుమార్ సందర్శించారు. ఈ సెంటర్ ఏర్పాటు నేపధ్యాన్ని, జిల్లాలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తీరును కలెక్టరు ఆయనకు వివరించారు.




## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం

పొదిలి,మేజర్ న్యూస్: పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక చిన్న బస్టాండ్, భవాని ఎరువుల దుకాణం, విశ్వనాధపురం లోని ముల్లా సంధాని సెల్ దుకాణం వద్ద ఏర్పాటుచేసిన చలి వేంద్రాలను మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మెన్ ముప్వల పార్ధసారథి తెలిపారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సామంతపుడి నాగేశ్వరరావు, శ్రావణి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి చిరంజీవి, కే.ఎల్లమందరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి చెన్నారెడ్డి, కాటూరి నారాయణ బాబు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, తానికొండ వెంకట్రావు, షేక్ సైదా,కొట్టు బాబు, జీసి సుబ్బారావు, డాక్టర్ మణి, వినోద్, మామిడి శీను, బాజీ, కుమార్, కొండా సుబ్రహ్మణ్యం, రంగా తదితరులు పాల్గొన్నారు

## జెఇఇ మెయిన్స్‌లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్ న్యూస్:జె ఇ ఇ మెయిన్స్‌లో ఆక్స్ఫర్డ్ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. అత్యుత్తమంగా అల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు కాటా వేణుగోపాల్–(96),పొన్నగంటి యశ్వంత్ (312),షేక్ జబీర్ సుల్తాన్–(2946), విష్ణుప్రియ–(3370),.అశోక్ (5597),. బొమ్మిశెట్టి హర్షిత –(11142) .పార్థు (14542) ర్యాంకులు సాధించారు. అంతేకాకుండా వంద మందికి పైగా జెఇఇ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం ఆ విద్యార్థులను, యాజమాన్య సిబ్బందిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్.ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు, నరేంద్రబాబు,కళాశాల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కందుకూరు మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే నా లక్ష్యం: ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే నా లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు పట్టణంలోని 15వ వార్డులో శనివారం ఉదయం అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్ ఏరియాలో జరిగిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ తో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల మూడవ శనివారం లిస్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముందుగా కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ వాహనాన్ని సబ్ కలెక్టర్ తో కలసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. స్థానికులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె అనూష మున్సిపల్ డి ఈ గణపతి, కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, సలాం, భాష, గౌస్, రసూల్, సుభాని చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, రావి వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు కొత్తూరు వెంకట సుధాకర్, మహర్షి శీను, ముచ్చెర్ల ఉమామహేశ్వరరావు, కల్లూరి శైలజ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి

### ప్రభుత్వ పిఎస్ సురేష్‌కుమార్‌కు సచివాలయ ఉద్యోగులు వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఇంచార్జి అధికారి, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్‌కు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ సచివాలయ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. త్వరలో సచివాలయ ఉద్యోగులకు మంచి జరుగుతోందని, న్యాయమైన మీ సమస్యలను ప్రభుత్వం పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. పిఎస్‌ను కలిసిన వారిలో వోఎంసి జేఏసి ప్రెసిండెంట్ కె. ప్రభాకర్‌రావు, సంఘ సభ్యులు ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో శ్రీ సరస్వతి విద్యార్థుల సత్తా

### – విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జేఈఈ మెయిన్స్ –2025 పరీక్షా ఫలితాల్లో శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభను చాటారు. కళాశాల విద్యార్థుల ముగ్గురు అత్యధిక పర్సంటేజ్ సాధించి మరోసారి కళాశాల సత్తాను నిరూపించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో శ్రీ సరస్వతి విద్యా సంస్థలు చైర్మన్ ఏవి రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లా విద్యా వ్యవస్థలో సంచలన విజయాలకు ఆల్ ఇండియా స్థాయిలో కేరాఫ్ అడ్రస్ గాసరస్వతి విద్యా సంస్థలు నిలుస్తున్నాయన్నారు. జేఈఈ మెయిన్ (సెషన్–2) 2025లో యన్. ఇంద్రసేనారెడ్డి 99.21 టాప్ పర్సంటైల్, కె. లోక్ క్రిటి 98.82 పర్సంటైల్, కె. గుణశేఖర్ రెడ్డి 98.71 పర్సంటైల్ సాధించారన్నారు. జీఈఈ మెయిన్–2025 ఆల్ ఇండియా కేటగిరీ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులలో ఎమ్. రఘునాథ్ మకాని 29, కె. లోక్ క్రిటి 453, వి. మణికంఠ బాబు 1329, యన్. ఇంద్రసేనా రెడ్డి1563, బి. రిత్విక్ 1632, జి. 00 ఏనుష్ రాయ్1870, గుణశేఖర్ రెడ్డి 2698 ర్యాంక్ సాధించారన్నారు. 90 శాతం 20 మంది విద్యార్థులు,80 పర్సం టైల్ 54మంది విద్యార్థులు, 70పర్సంటైల్ 130మంది విద్యార్థులు సాధించారన్నారు. అల్ ఇండియా స్థాయిలో శ్రీ సరస్వతి విద్యాసంస్థలకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు,ఈ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన మా డైరెక్టర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్లు ఎ.గణేష్ రెడ్డి,ఎ. గంగా శంకర రెడ్డి, సి.ఇ.ఓ. యన్.వి. సురేష్, డీన్స్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగిరిలో నేత్రపర్వంగా వసంతోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పద కవితా పితామహునిగా ప్రసిద్ధుడైన తాళ్లపాక అన్నమాచార్యులు విరచిత సంకీర్తనలకు తన సుమధుర గానంతో జీవం పోసిన ఘనత దివంగత గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్‌కు దక్కుతుందని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ పేర్కొన్నారు. శనివారం శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నిర్వహించిన వసంతోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటైన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ కార్యక్రమంలో శ్రీనివాస చరణ్ రాజీవ్ పాల్గొని శ్రీగిరి దేవస్థా నంతో గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ కు ఉన్న అనుబంధాన్ని వివరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ళు అరెస్ట్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామంలో శనివారం 7 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలియజేశారు. వాళ్ల దగ్గర నుంచి 10130నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కొత్తపట్నం మండలంలో చట్టాలను అతిక్రమించి అసాంఘిక కార్యక్రమాలుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచయం ఉన్నట్లు ఆయన తెలియజేశారు. పేకాట రాయుళ్లపై దాడి చేసిన వారిలో కొత్తపట్నం ఎస్సై సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.